సూక్తులు

తెలుగు సామెతలు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం

గురు దక్షిణామూర్తి

గురు వేదవ్యాస మహర్షి

గురు శుక మహర్షి

గురు నారద మహర్షి

గురు వాల్మీకి మహర్షి

గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ

గురు బాబాజి

గురు గౌతమ బుద్ధ

గురు ఆదిశంకరాచార్య

గురు రామానుజాచార్యులు

గురు జ్ఞానేశ్వర్

గురు రవిదాస్

గురు కబీర్ దాస్

గురు చైతన్య మహా ప్రభువు

గురు నానక్

గురు రాఘవేంద్ర స్వామి

గురు వీరబ్రహ్మేంద్ర స్వామి

యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి

గురు లాహిరి మహాశయ

గురు రామకృష్ణ పరమహంస

అమ్మ శారదా దేవి

గురు వివేకానంద

గురు సాయిబాబా

గురు అరబిందో

గురు రమణ మహర్షి

గురు యోగానంద

గురు భక్తివేదాంత ప్రభుపాద

గురు మళయాళ స్వామి

గురు విద్యాప్రకాశానందగిరి

గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

తెలుగు సామెతలు

రెంటాల గోపాలకృష్ణ

పబ్లిషర్స్ :
నవరత్న బుక్ సెంటర్
కారల్‌మార్క్స్ రోడ్, విజయవాడ

తెలుగు సామెతలు

"అ" "ఆ"

1. అత్తా ఒకింటి కోడలే.
2. అడవి కాచిన వెన్నెల.
3. అడకత్తెరలో పోకచెక్కలాగా.
4. అడిగితేకాని అమ్మయినా పెట్టదన్నట్లు.
5. అడిగేవాడికి చెప్పేవాడు లోకువ.
6. అడుగులోనే హంసపాదు.
7. అతి రహస్యం బట్టబయలు.
8. అటైతే కందిపప్పు, ఇటైతే వెనరపప్పు
9. అచ్చిపెళ్ళి బుచ్చిచావుకు వచ్చిందట.
10. అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు.
11. అంధుడికి అద్దం చూపినట్లు.
12. అందరికీ శకునం చెప్పే బల్లి కుడితి తొట్లో పడిందట.
13. అంగట్లో అన్నీ ఉన్నాయి, అల్లుడినోట్లో శని ఉంది.
14. అత్త చచ్చిన ఆరు మాసాలకు కోడలు ఏడ్చిందట!
15. అత్తలో మంచిలేదు, వేములో తీపి లేదు.
16. అత్తలేని కోడలుత్తమురాలు, కోడలులేని అత్త గుణవంతురాలు.
17. అంగిట బెల్లం కడుపులో విషం.
18. అంటామూట్టరాని అగ్రహారం.
19. అండలేనీ ఊళ్ళో ఉండదోషం, ఆశలేనీ పుట్టింట అడగ దోషం.

20. అందని మాని పండ్లకు అర్రులు చాచినట్లు.
21. అందరూ అందలమెక్కితే మోసేవాళ్ళెవరు?
22. అందరూ ఒక ఎత్తైతే అగస్త్యుడు ఒక్కడూ ఒక ఎత్తు, అతని కమండలం ఒక ఎత్తు.
23. అంతా శ్రీ వైష్ణవులే కాని బుట్టెడు రొయ్యలూ ఏమైనాయో!
24. అందితే జుట్టు, అందకపోతే కాళ్ళు.
25. అంబలి త్రాగేవారు కొందరైతే మీసాలు ఎగబట్టేవారు కొందరట.
26. అక్క మనదైతే మాత్రం బావ మనవాడా?
27. అగ్నికి వాయువు తోడైనట్లు.
28. అద్దంలో ముడుపు, అరచేతి స్వర్గం.
29. అనువుగానిచోట అధికులమనరాదు.
30. అప్పిచ్చినాడు బాగు కోరతాడు తీసుకున్నవాడు చెడుకోరతాడు.
31. అభ్యాసం కూనువిద్య
32. అమ్మ గృహప్రవేశం, అయ్య అగ్ని ప్రవేశం.
33. అమ్మబోతే అడివి, కొనబోతే కొరివి.
34. అరటిపండు ఒలిచి చేతిలో పెట్టినట్లు.
35. అల్లుడికి వండిన అన్నం కొడుక్కు పెట్టిందట.
36. అల్పుడికి ఐశ్వర్యం వస్తే అర్ధరాత్రి వేళ గొడుగు పట్టమన్నాట్ట.
37. ఆర్తి దుఃఖం ఆరునెల్లు. కడుపు దుఃఖం కలకాలం.
38. అవ్వ వడికిన నూలు తాత మొలత్రాడుకే సరిపోయిందట.

39. ఆకలి రుచి ఎరుగదు, నిద్ర సుఖమెరుగదు, వలపు సిగ్గెరగదు.
40. ఆకాశానికి నిచ్చెన వేసినట్లు.
41. ఆడదాని చేతి అద్దం మగవాడి చేతి బిడ్డ బ్రతకదట.
42. ఆడదాని మాట నీటిలో మూటా ఒకటేనట.
43. ఆడలేక మద్దెల మీద పడ్డట్టు.
44. ఆడితప్పారాదు. పలికి బొంకారాదు.
45. ఆర్చేవారేకాని తీర్చేవారు లేరు.
46. ఆలూలేదూ చూలూలేదు,కొడుకుపేరు సోమలింగమట.
47. ఆహారం దగ్గర వ్యవహారం దగ్గర మొగమాటం పనికిరాదు.
48. అందరికీ నేను లోకువ. నాకు నంబి సింగరాయ లోకువ.
49. అగ్ని శేషం, వ్రణ శేషం, ఋణశేషం, రణ శేషం ఉండ రాదు.
50. అగ్నిలో ఆజ్యం పోసినట్లు.
51. అచ్చొచ్చిన భూమి అడుగడే చాలు.
52. అట్లుపోసే ఆమెకు ఆరుగురు అందివ్వాలట.
53. అడవిలో ఉసిరికాయకి, సముద్రంలో ఉప్పుకూ సంబంధం.
54. అడుసు త్రొక్కనేల కాలు కడుగనేల.
55. ఆయనగారుంటే మంగలాడితో పనేమిటి.
56. అత్తకొట్టిన కుండ అడుగోటి కుండ కోడలు కొట్టిన కుండ కొత్తకుండ.
57. అత్తచేసే వన్లకు ఆరళ్ళే లేవట.
58. అత్తవల్ల దొంగతనం, మొగుడివల్ల రంకుతనం నేర్చుకున్నట్లు.
59. అత్తసొమ్ము అల్లుడు దానం చేసినట్లు.
60. అది కుమ్ము, ఇది దుమ్ము, వదరా పందిట్లోకి అన్నాట్ట.

61. అధముడికి ఆలి అయ్యేదానికంటే బలవంతుడికి బానిస కావటం మేలట.

62. అన్నం పెడితే అరిగిపోతుంది, చీరపెడితే చినిగిపోతుంది, వాత పెడితే కలకాలం ఉంటుంది.

63. అవ్వం పెట్టిన వాడింటికి కన్నం వేసినట్లు.

64. అన్న చొరవేకాని అక్షర చొరవలేదు.

65. అన్నాలన్నీ నున్నాలు, అప్పాలన్నీ కప్పాలు.

66. అన్నీ తెలిసినవాడూ లేడు. ఏమీ తెలియని వాడూ లేడు.

67. అన్నీ ఉన్న ఆకు అణిగి పడిఉంటుంది ఏమీలేని ఆకు ఎగిరెగిరి పడుతుంది.

68. అన్నీ ఉన్నాయిగాని ఒక్క అయిదో తనమే లేదట.

69. అప్పచేసి వప్ప కూడు తిన్నట్లు.

70. అప్పన్నవాడితోటీ, చెప్పలున్న వాడితోటీ వెళ్ళకూడదంటారు.

71. అబద్దం ఆడినా గోడపెట్టినట్లుండాలి.

72. అబ్బురావికి బిడ్డ పుడితే గడ్డపార తేరా చెవులు కుడతాన న్నాడట.

73. అమావాస్యకు అట్లు, పున్నానికి బూరెలు.

74. అమ్మ పెట్టాపెట్టదు. అడుక్కుతినా నివ్వదు.

75. అమ్మబోతే అడివి కొనబోతే కొరివి.

76. అయితే ఆడబిడ్డ కాకుంటే మొగబిడ్డ అన్నాట్ట.

77. అయితే ఆదివారం కాకపోతే సోమవారం అన్నట్లు.

78. అయ్యగార్ని చెయ్యబోతే కోతి అయినట్లు.

79. అరిచే కుక్క కరవదు.

80. అరచేతికి వండ్లొచ్చినట్లు.
81. అరవై ఏళ్ళొస్తే చదువుకోక చస్తాడా!
82. అరిటాకొచ్చి ముల్లుమీద పడ్డా ముల్లొచ్చి అరిటాకు మీద పడ్డా అరిటాకుకే నష్టం.
83. అర్ధరాత్రివేళ అంకమ్మ శివాలన్నట్లు.
84. అలవాటులేని అవపోసన చెయ్యబోతే మూతి మీసాలన్నీ తెగ కాలినయట.
85. అలివిగాని ఆలినిచేసుకొని మురిగిచచ్చెరా ముండాకొడుకు.
86. అయినవారికి ఆకుల్లో కానివారికి కంచాల్లో పెట్టినట్లు.
87. అవ్వని పట్టుకొని వసంతమాడినట్లు.
88. అడ్డాలనాడు బిడ్డలు కావి గడ్డాలనాడు బిడ్డలా?
89. అరణ్యరోదనం.
90. అవలక్షణాలున్నవాడికి అక్షింతలు ఇస్తే అవతలకు పోయి నోట్లో వేసుకున్నాట్ట.
91. అయ్యవార్ల నట్టిల్లులాగా.
92. 'అ' అంటేఅవశబ్దం. 'నారాయణ'అంటే బూతుమాట.
93. ఆకలి వేస్తుంది అత్తగారూ అంటే రోకలి మింగవే కోడలా అన్నదట.
94. ఆకలి ఆకాశమంత. గొంతు సూది బెజ్జమంత.
95. ఆకుకు అందకుండా పోకకు పొందకుండా.
96. ఆచారానికి అంతంలేదు. అనాచారానికి ఆదిలేదు.
97. ఆడది బొంకితే గోడపెట్టినట్లు మొగవాడు బొంకితే తడిక కట్టినట్లు.
98. ఆడపెత్తనం తంబళ్ళ దొరతనం.

99. ఆడబోయిన తీర్థం ఎదురొచ్చినట్లు.

100. ఆడింది ఆట పాడింది పాట.

101. ఆడేకాలు పాడేనోరు.

102. ఆమడలు దూరమైతే అంతఃకరణలు దూరమా.

103. ఆరంభ శూరత్వం.

104. ఆరునెల్లు స్నేహం చేస్తే వారు వీరవుతారట.

105. ఆలికి అన్నం పెట్టడం ఊరికి ఉపకారమా.

106. ఆరునెల్లు సాముచేసి మూలనున్న ముసలిదాన్ని కొట్టినట్లు.

107. ఆవలింతకు అన్నలున్నారుకాని తుమ్ముకు తమ్ముళ్ళు లేరట.

108. ఆవు చేలో మేస్తే దూడ గట్టువ మేస్తుందా?

109. ఆవుపాడి ఎన్నాళ్ళు, ఐశ్వర్యం ఎన్నాళ్ళు. బట్టిపాడి ఎన్నాళ్ళు, భాగ్యమెనాళ్ళు

110. ఆవులమ మళ్ళించినవాడే అర్జునుడు.

111. ఆశ దోషమెరుగదు పూటకూళ్ళమ్మ పుణ్యమెరుగదు.

112. ఆపోది మాటలకు అర్థంలేదు గుడ్డికంటికి చూపూలేదు.

113. అవివేకితో స్నేహంకన్నా వివేకితో విరోధం మేలు.

114. ఆవులూ ఆవులూ పోట్లాడితే లేగదూడల కాళ్ళు విరిగినట్లు.

115. అంకెలేని కోతి లంకంతా చెరిచిందట.

116. అంగట్లో అరువు తలమీద బరువు.

117. అంగడాన్ని బట్టి గొడ్డు, వంగడాన్నిబట్టి బిడ్డ.

118. అంగడి అమ్మి గొంగళి కొన్నట్లు.

119. అంచుడాబేకాని పంచెడాబులేదట.

120. అంటువప్పుడు అముదం రాచుకువ్వా అంటదు.

121. అండలుంటే కొండలు దాచొచ్చు.

122. అంతకు తగిన గంత, గంతకు తగిన బొంత.

123. అందచందాలు లేని మొగుడు మంచంనిండా ఉన్నాట్ట.

124. అందని ద్రాక్షపళ్ళు పుల్లన అన్నట్లు.

125. అందరి కాళ్ళకు మొక్కినా అత్తగారింటికిపోక తప్పదు.

126. అందరికీ అట్ల పండగ, మనకు ముట్ల పండగ.

127. అందరికీ అన్ని రోగాలున్నాయిగాని అడ్డెడు తప్పాలకు ఏ రోగం లేదట.

128. అకటా వికటపురాజు, అవివేకపు ప్రధాని, చాదస్తపు పరివారం.

129. అక్కన్న అడ్డంకి పోనూపాయ్యాడు రానూ వచ్చాడు.

130. అక్కరున్నంతవరకూ, ఆదినారాయణ అక్కర తీరింతర్వాత బాది నారాయణ

131. అక్కరకు ఒడవని అర్థమెందుకు, అక్కరకు రాని చుట్టమెందుకు.

132. అక్కర తీరిన తర్వాత అల్లుడు తొత్తుకొడుకైనట్లు.

133. అగసాలిని, వెలయాలిని నమ్మకూడదు.

134. అచ్చమ్మ పెళ్ళిలో బుచ్చెమ్మ శోభనం.

135. అచ్చుబోసిన అంబోతు.

136. అడ్డెడు తవ్వెడు బియ్యమిచ్చి అమ్మా నీ ప్రసాదం అన్నట్లు.

137. అతడికంటె ఘనుడు ఆచంట మల్లన్న.

138. అతివృష్టి అనావృష్టి ఏదయినా ఆకలిబాధ తప్పదు.

139. అతుకుల కావరం చితుకుల మంటలాంటిది.

140. అతుకుల బొంత గతుకుల బాటు.

141. అత్తకు అల్లుడాశ బావడికి పప్పాశ.

142.అత్తను కొట్టి అటుకెక్కిందట. మొగుణ్ణి కొట్టి మొగసాల కెక్కిందట.

143.అత్తపెట్టే ఆరళ్ళే కనపడతాయి కాని కోడళ్ళు చేసే కొంటె పన్లు కనపడవట.

144.అదిగో పులి అంటే ఇదిగో తోక అన్నట్లు.

145.అదృష్టం చెప్పేరాదు, దురదృష్టం చెప్పేపోదు.

146.అదృష్టవంతుణ్ణి చెడగొట్టేవాడు లేడు భ్రష్టుణ్ణి బాగుపరచే వాడులేడు.

147.అనగా అనగా రాగం, తినగా తినగా రోగం.

148.అవిత్యాని శరీరాణి అందరిసొమ్ము మనకేరానీ..

149.అన్నం ఉడికిందో లేదో అంతా పట్టి చూడక్కరలేదు.

150.అన్నం తిన్నవాడు తమ్ములు తిన్నవాడు మరిచిపోడు.

151.అన్నదమ్ముల శత్రుత్వం, అక్కచెల్లెళ్ళ మిత్రత్వం.

152.అన్న ద్వేషం బ్రహ్మద్వేషం వనికిరాదంటారు.

153.అన్న వస్త్రాలకు పోతే ఉన్నవస్త్రం కాస్తా ఊడిపోయిందట.

154.అపశబ్ద భయం వాస్తి అప్పలాచార్య నన్నిధౌ అనాచార భయం వాస్తి, తిష్ఠన్ మూత్రస్య నన్నిధౌ.

155.అబద్దమాడితే అన్నం పుట్టదు నిజమాడితే నీళ్ళు పుట్టవు.

156.అబ్బడి నెత్తి దిబ్బడు కొడితే దిబ్బడి నెత్తి నుబ్బడు కొట్టాట్ట.

157.అబ్బ బావి తవ్వితే అబ్బాయి పూడ్పించాడట.

158.అబ్బరాన బిడ్డ పుడితే ఆముదంతో ముడ్డి కడిగిందట.

159.అబ్బలేని బిడ్డ, గట్లులేని చేను.

160.అభాగ్యుడికి ఆశలెక్కువ నిర్భాగ్యుడికి నిద్ర ఎక్కువ.

161.అమరం నెమరుకు వస్తే కావ్యాలెందుకు కాల్చనా.

162.అమరితే ఆడది అమరకుంటే గాడిది.

163.అమ్మ కడుపు చూస్తుంది అలు వీపు చూస్తుంది.

164.అమ్మ కన్న సంతానమంతా నిక్షేప రాయుళ్ళే.

165.అమ్మ పుట్టిల్లు మేనమామ దగ్గరా.

166.అయ్య దేశ సంచారం, అమ్మ గ్రామ సంచారం.

167.అరగని కూడు జరగని మాట.

168.అరచేతిలో బెల్లం పెట్టి మోచేతి వరకూ నాకించినట్లు.

169.అరనిముషం భోగానికి ఆరునెలలు రోగం.

170.అరవం అధ్వాన్నం. తెలుగు తేటు, కన్నడం కస్తూరి.

171.అరవలేని దేశం, కాకిలేని ఊరు లేదు.

172.అరవ చాకిరి.

173.అరికాలి ముల్లు చరిలేని గొల్లు.

174.అరువు సొమ్ములు బరువుకు చేటు.

175.అర్జీల వల్ల పనులూ కావు ఆశీర్వాదాల వల్ల బిడ్డలూ పుట్టరు.

176.అత్త మీద కోపం దుత్త మీద చూపించినట్లు.

177.ఆరుద్ర కురిస్తే దారిద్ర్యం లేదు.

178.ఆరుద్ర వానకు ఆవ్రాలు పండుతాయంటారు.

179.ఆరునెల్లకు చస్తాడనగా అనలు గుణం మారుతుందట.

180.ఆర్చేవారు లేరు తీర్చేవారు లేరు అడుగున బడితే లేవ దీసేవారు లేరు.

181.అడతడి నెత్తి బుడతడు కొడితే బుడతడి నెత్తి బుడ్డోడు కొట్టాట్ట.

182.అలికిన ఇంట ఒలికినా అందమే.

183.అలిగే బిడ్డతో చెలిగే గొడ్డుతో వేగడం కష్టం.

184.అల్పుడెప్పుడు వల్కు ఆడంబరంగాను

185.అల్లుడు చుట్టమూకాడు ఆముదం చెట్టు వృక్షం కాదు.

186.అల్లుడి మంచితనం పాల్లున దంచిన బియ్యం లేవు.

187.అవ్వా కావాలి బువ్వాకావాలి అంటే ఎట్లా?

188.ఆ ఇంటికి తలుపూ లేదు ఈ ఇంటికి ద్వారబంధం లేదు.

189.ఆ ఊరికి ఈ ఊరు ఎంత దూరమో ఈ ఊరికి ఆ ఊరు అంతే దూరం.

190.ఆకులు ఎత్తరా అంటే విస్తళ్ళు లెక్క పెట్టాట్ట.

191.ఆడదానికి మొగవాడు మొగుడు అప్పల వాడికి షావుకారు మొగుడు

192.ఆడదాని నోట్లో మువ్వ గింజ నానదు.

193.ఆడదై పుట్టేకంటే అడవిలో మానై పుట్టడం మేలు.

194.ఆడ పెత్తనం తంబళ్ళ దొరతనం.

195.ఆముదాల దేరం, కామెర్ల రోగం నమ్మ కూడదు.

196.ఆయూనం ఒకరిది అనుభవం మరొకరిది.

197.ఆయుష్షు తీరిన వాడు ఆరు నెల్లకు చస్తే అనుమాన పడే వాడు అప్పుడే చచ్చాట్ట.

198.అయినమ్మా పెళ్ళి అణిగెనమ్మా రంధి.

199.ఆరో కామ్ము ఆడపిల్లయితే అత్తవారింటికి లక్ష్మి అట.

200.ఆరుద్రకు అడ్డెడు చల్లితే పునానకు పుట్టెడు పండుతుందట

201.ఆలికి అదువు ఇంటికి పాదువు.

202.ఆలి వంక వారు ఆత్మబంధువులు, తల్లి వంక వారు తగి

నవారు, తండ్రి వంక వారు దాయాదులు.

203. ఆలు ఏడ్చిన ఇల్లు, ఎద్దు ఏడ్చిన సేద్యం ముందుకు రావట.

204. ఆరు నూరైనా అదంతే.

205. ఆలు లేత, నారు ముదురు కావాలట

206. ఆరోగ్యమే మహాభాగ్యం.

207. ఆవాహనా లేదు, విసర్జనా లేదు.

208. ఆవగింజంత సందుంటే అరవై గారెలు తినేవాడట.

209. ఆవు నలుపైతే పాలు నలుపా.

210. ఆశకు అంతూ లేదు. గోచికి మించిన దరిద్రం లేదు.

211. ఆసనాలు వేస్తే పాసనాలు పుట్టాయట.

212. ఆషాఢ మాసం అరిసెలొండను పొద్దే ఉండదు.

212(a). అడుక్కుతినే అమ్మకు అరవై ఆరు కూరలైతే వండుకున్న అమ్మకు ఒకటే కూర.

212(b). అలిగి అత్తగారింటికెళ్ళేకంటే చెడి చెల్లిలింటికి వెళ్ళడమేలు.

212(c). అలివిగాని ఆలిని చేసుకొని మురిగి చచ్చేవురా ముండాకొడుకా.

212(d). అయ్యగారిని చెయ్యబోతే కొయ్య గారైనట్లు.

212(e). అభ్యాసం కూను విద్య

212(f). అడుసు తొక్కనేల, కాలు కడుగనేల

"ఇ" "ఈ"

213. ఇత్తు ఒకటివేస్తే చెట్టొకటి మొలుస్తుందా!

214.ఇంగువ కట్టిన గుడ్డ బెల్లం వండిన పొయ్యి.

215.ఇల్లు చూసి ఇల్లాలును చూడమన్నారు.

216.ఇల్లు చూస్తే చాలు ఇల్లాలు శుభవృత్తి తెలుస్తుంది.

217.ఇంటి గుట్టు లంకకు చేటు

218.ఇంటికన్నా గుడి పదిలం.

219.ఇంటింటికీ ఒక పొయ్యి మా ఇంటికి మరో పొయ్యి.

220.ఇంటి దీపమని ముద్దాడితే మూతి మీసాలన్నీ తెగ కాలాయట.

221.ఇంటిపేరు కస్తూరి వారు, ఇల్లు గబ్బిలాల కంపు.

222.ఇంటికి దీపం ఇల్లాలే.

223.ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడు.

224.ఇల్లు యిరకటం ఆలి మరకటం.

225.ఇల్లు గుట్టు రోగం రట్టు.

226.ఇంట్లో ఈగల మోత, బైట పల్లకీల మోత.

227.ఇచ్చేవాడు దాత ఇవ్వనివాడు రోత.

228.ఇచ్చేవాడికి పత్రం, చచ్చేవాడికి మందూ అక్కర్లేదు.

229.ఇటుక లాడికె రవిక పెడితే కంపకు పెట్టి చింపుకున్నదట.

230.ఇదిగో పులి అంటే అదిగో తోక అన్నట్లు.

231.ఇన్నాళ్ళూ బ్రతికి ఇంటి వెనుక చచ్చినట్లు.

232.ఇల్లుకట్టి చూడు పెళ్ళిచేసి చూడు.

233.ఇల్లు కాలి ఒకడేడుస్తుంటే ఒళ్ళు కాలి ఒకడేడ్చినట్లు.

234.ఇంటగెలిచి రచ్చ గెలవమన్నాడు.

235.ఇల్లుపీకి పందిరి వేసినట్లు.

236.ఇనుక తక్కెడ వేడ తక్కెడ.

237.ఇస్తే పెళ్ళి ఇవ్వక పోతే పెటాకులు.

238. ఇంటి వాడిలా చేసేవాడు బయటివాడిలా తినేవాడు.

239. ఇచ్చింది ఇచ్చి పుచ్చిన దాన్ని కొన్నట్లు.

240. ఇచ్చేవాణ్ణి చూస్తే చచ్చేవాడైనా లేస్తాట్ట.

241. ఇద్దరు పెళ్ళాల మొగుడు ఇరుకున పడి చచ్చాట్ట.

242. ఇల్లిని చూసి బత్తి వాత పెట్టు కున్నట్లు.

243. ఇరుగు ఇంగలం పొరుగు మంగలం.

244. ఇరు పోటీల ఇల్లు చెడుతుంది, వాత నొప్పుల ఒళ్ళు చెడుతుంది.

245. ఇరునున కందెన పెట్టక పరమేశ్వరుడి బండైనా పారదు.

246. ఇల్లరికం కన్నా మూలరికం మేలు.

247. ఇల్ల నారాయణమ్మ అంటే వెళ్ళు గోవిందా అన్నట్లు.

248. ఇల్లు అలుకగానే పండగైందా

249. ఇల్లు ఇందు వారం, పొయ్యి బుధవారం.

250. ఇల్లు కాలిపోతూంది ఈర్రాజూ అంటే నాదేం పోయింది నరసరాజూ అన్నాట్ట.

251. ఇష్టమైన వస్తువు ఇంగువతో సమానం.

252. ఇష్టారాజ్యం భరతుడి పట్టం.

253. ఇల్లే తీర్థం, వాకిలే వారణాసి, కడుపే కైలాసం.

254. ఈ కంటికి ఈ రెప్పలడ్డమా.

255. ఈత వచ్చిన వాడికి లోతులేదు.

256. ఈత చెట్టు క్రింద నిల్చొని పాలు త్రాగినా కల్లే నంటారు.

257. ఈనగాచి నక్కల పాలు చేసినట్లు.

258. ఇంటి వెనకాల ఇంగువ చెట్టు ఎంత కోసినా గుప్పెడు కాదు.

259. ఇస్తినమ్మ వాయనం పుచ్చుకుంటినమ్మ వాయనం అన్నట్లు.

260. ఇంటి గుట్టు రచ్చకెక్కినట్లు.

261. ఈ ఊరి రెడ్డి పొరుగూరికి పాలి కాపు.

262. ఈ ఊళ్ళో పెద్ద లెవరంటే తాళ్ళు, దాత లెవరంటె చాకళ్ళు అన్నట్లు.

263. ఈనాడు ఇంట్లో రేపు మంట్లో.

264. ఈ వేలుకు ఆ వేలు ఎడం.

265. ఇవ్వాళ చస్తే రేపటికి రెండు.

266. ఈడు చూచి పిల్ల నివ్వు పిడి చూచి కొడవలివ్వు.

267. ఈత చెట్టు ఇల్లూకాదు తాటి చెట్టు తల్లీకాదు.

268. ఈ ఇంటికాకి ఆ ఇంటి మీద వాలదు.

269. ఇస్తే చెడేది లేదు చస్తే వచ్చేది లేదు.

270. ఇంగువ కట్టిన గుడ్డ వాసనపోదు.

271. ఈరు తీస్తే పేను వచ్చినట్లు.

272. ఈ నెల వడ్డీ లేదు వచ్చే నెల అనలూలేదు.

273. ఇంట్లో వస్తు, బయట వస్తు.

274. ఇస్తే పెళ్ళి, ఇవ్వకపోతే పెటాకులు.

275. ఇల్లు వెళ్ళగొడితే విడువుల శృంగారం, మొగుడు వెళ్ళగొడితే మొత్తల శృంగారం.

276. ఈడ్పు కాళ్ళ వాడికి ఇద్దరు భార్యలు ఒకటి ఈడువ. ఒకటి వీడవ.

277. ఉంటే లిక్కి, పోతే కొడవలి.

278.ఉంటే ఊరు లేకపోతే పాడు.

279.ఉండనిస్తే పండుతుంది ఊడదీస్తే ఎండుతుంది.

280.ఉన్నది గట్టు పోయింది పాట్టు.

281.ఉట్టి కెక్కలేనమ్మ స్వర్గాని కెక్కుతుందా?

282.ఉడకకే ఉడకకే ఓ ఉల్లిగడ్డా నీ వెంత ఉడికినా నీ కంపుపోదు.

283.ఉడతా భక్తి.

284.ఉత్త చెవికన్నా తాటాకు చెవి మేలు.

285.ఉత్త ముండకన్నా అత్త ముండ మేలు.

286.ఉత్తర కుమార ప్రజ్ఞలు

287.ఉత్తరచూసి ఎత్తర గంప

288.ఉత్తర ఉరిమినా, పాము తిరిమి కరిచినా తిరగదు

289.ఉద్యోగం పురుషలక్షణం అదిపోతే అవలక్షణం

290.ఉన్నమాటంటే ఉలుకెక్కువ

291.ఉన్నవాడు, ఊరికిపెద్ద చచ్చినవాడు కాటికి పెద్ద

292.ఉపకారానికి పోతే అపకారం వచ్చినట్లు

293.ఉపాధ్యాయుల వారు ఏం చేస్తున్నారు అంటే రాసిన తప్పులు దిద్దుకుంటున్నారట.

294.ఉప్పతో ముప్పై ఆరు ఉంటే ఉత్తముండైనా వండుతుంది

295.ఉప్పవాడు చెడే, మప్పవాడు చెడే, తమలపాకులవాడు తమాం చెడే

296.ఉయ్యాల్లో బిడ్డమంచి ఊరంతా వెతికినట్లు

297.ఉరుకు ఉరుకు మనే వారే కాని కూడా ఉరికేవారు లేరు

298.ఉల్లిచేసిన మేలు తల్లి చేయదు

299.ఊరందరిది ఒక దోవ, ఉలిపి కట్టెది ఒక దోవ

300.ఊరంతా వాన్నకు వణికితే నాన్న అమ్మకు వణికొట్ట
301.ఊరి జబ్బు చాకలి ఎరుగు, ఉద్యోగి జబ్బు బంట్రోతు ఎరుగు
302.ఉరుములిమి మంగలం మీద పడ్డట్టు
303.ఊరు పొమ్మంటుంది, కాడు రమ్మంటుంది
304.ఊళ్ళేలే కొమరుడి కవ్వా ఉపాదాన మెత్తే వెనిమిటి మేలు
305.ఊరి ముందరి దాకా వచ్చి వెళ్ళాం బిడ్డలు ఎట్టున్నారని అడిగొట్ట
306.ఉండ ఇల్లూ లేదు, వండ మంచమూలేదు
307.ఉంచుకున్నవాడు మొగుడూకాదు, వెంచుకున్నవాడు కొడుకూ కాదు
308.ఉంటే అమీరు, లేకుంటే పకీరు
309.ఉండడానికి స్థలమిస్తే వండుకోను మంచ మడిగొట్ట
310.ఉచ్చ గుంటలో చేపలు పట్టినట్లు
311.ఉట్టిమీద కూడు, ఊరిమీద నిద్ర
312.ఉద్యోగికి దూరభూమిలేదు
313.ఉన్నది పోదు, లేదిరాదు
314.ఉన్నది పోయింది, ఉంచుకున్నది పోయింది.
315.ఉన్నదే మనిషికి పుష్టి, తిన్నదే మరావికి పుష్టి
316.ఉన్నవాడు ఉన్నవాడికే వెట్టి, లేనివాడూ ఉన్నవాడికే వెట్టి.
317.ఉపాయం చెప్పవయ్యా అంటే ఉరితాడు తెచ్చుకో అన్నాట్ట
318.ఉభయ ప్రవృత్తం, ఉపరి సేవ్యాసం
319.ఉమ్మడి బేరం, ఉమ్మడి వేద్యం ఉభయులకూ చేటు
320.ఉరిమిన మబ్బు కురవక మానదు

321.ఉల్లి మల్లీ కాదు, ఉంచుకున్నది పెళ్లామూ కాదు

322.ఊరిక రారు మహాత్ములు

323.ఊరి మొహం గోడలే చెపుతాయి

324.ఊరికేపెళ్ళే అమ్మను నీ మొగుడితో పాటు పెట్టమన్నట్లు

325.ఊరినిండా అప్పులూ, తలనిండా బొప్పులు

326.ఊరి ముందరి చేను కాకుల్లపాలు, ఊళ్లో వియ్యమ్ము కయ్యము పాలు

327.ఊళ్ళో పెళ్లైతే కుక్కలకు హడావుడిలాగా

328.ఊసర క్షేత్రంలో పైరు, నీళ్ళులేని చెరువు క్రింద నేద్యం

329.ఊరికి పాయ్యేవాడికి లేకపోయినా బహిర్భూమికి వెళ్లేవాడికి భత్యం కట్టమన్నాట్ట.

330.ఊళ్ళో అధికారమైనా ఉండాలి, ఊరంచున పాలమైనా ఉండాలి

ఋ

331.ఋణము, వ్రణము ఒకటే

332.ఋషి మూలం, నది మూలం, స్త్రీ మూలం విచారించరాదు

ఎ ఏ ఐ

334.ఎంగిలికి ఎగ్గులేదు, తాగుబోతుకు సిగ్గులేదు

335.ఎంగిలి చేత్తో కాకిని కూడా తోలవి వాడు భిక్షం పెడతాడా

336.ఎండాకాలంలో ఏకులు వడికి వానాకాలంలో వడ్లు దంచినట్లు

337.ఎండా, వానా కలిసివస్తే కుక్కలకూ నక్కలకూ పెళ్ళి.

338.ఎంత చెట్టుకు అంత గాలి

339. ఎంత దయో దాసులపై

340. ఎంత పెరిగినా గొర్రెకు బెత్తెడే తోక

341. ఎంత పొద్దుండగా లేచినా తుమ్మగుంట వద్దనే తెల్లారుతుంది.

342. ఎంత ప్రాప్తమో అంతే ఫలం

343. ఎంతలావు మొగడైనా ఆడదానికి లోకువే

344. ఎంతవారలైనా కాంతదాసులే

345. ఎక్కడున్నావే గొంగళి అంటే వేసిన చోట ఉన్నాను కంబళీ అన్నదట

346. ఎక్కడా దిక్కులేక పోతే అక్క మొగుడే దిక్కు

347. ఎక్కడకు పోతావు విధవమ్మా అంటే వెంటనస్తాను పదవమ్మా అన్నదట

348. ఎద గొడ్డుకు బెదరుండదు

349. ఎద్దు ఏమెరుగురా అటుకుల రుచి గాడిద ఏమెరుగురా గంధపు వాసన

350. ఎముక లేని చెయ్యి

351. ఎలుక తోలు తెచ్చి ఎందాక ఉతికివా నలుపు నలుపే కాని తెలుపు కాదు

352. ఎవడి కంపు వాడి కింపు

353. ఎవడు తవ్వుకున్న గోతిలో వాడే పడతాడు

354. ఎవడబ్బ సొమ్ముకురా ఎక్కెక్కి ఏడ్వడం

355. ఎవడి పిచ్చివాడికానందం

356. ఎవరికి వారే యమునా తీరే

357. ఎవరివల్ల చెడ్డావోయి వీరన్నా అంటే నీటి వల్ల చెడ్డానోయ్ వీరన్నా అన్నాట్ట

358. ఎంత మంచి గొల్లవాడికైనా వేపకాయంత వెర్రి ఉంటుంది
359. ఎక్కిరించబోయి వెల్లకిల పడ్డాట్ట
360. ఎక్కితే గుర్రపు రౌతు, దిగితే కాల్బంటు
361. ఎదట అన్నది మాట, ఎదాన వెట్టింది రాత
362. ఎదుట ఉన్నవాడే వెండ్లి కొడుకు
363. ఎద్దు నెక్కినవాడు లింగడు, గద్ద నెక్కినవాడు రంగడు
364. ఎద్దు పుండు కాకికి ముద్దా
365. ఎద్దు ఈనిందంటే కొట్టాన కట్టమన్నట్టు
366. ఎద్దు ఎండకు లాగ, దున్న నీడకు లాగ
367. ఎనుబోతు మీద వానకురిసినట్లు
368. ఎరువుల సామ్ము బరువుచేటు, తీయ, వెట్ట తీపుల చేటు, అందులో ఒకటి పోతే అప్పుల చేటు
369. ఎలక్కు పిల్లి సాక్ష్యం
370. ఎవరి పైగుర్ద వారికి బరువా
371. ఏట్లో పారే నీళ్ళు ఎవరు త్రాగితే నేం
372. ఏనుగంత తండ్రి ఉండటం కన్నా ఏకంత తల్లి ఉండటం మేలు
373. ఏనుగ మింగిన వెలగపండు
374. ఏ పుట్టలో ఏ పామున్నదో
375. ఎంత చేసినా, సమకాలంవారు మెచ్చరు కదా
376. ఏమి లేనమ్మకు ఏడ్పుల శృంగారం, కలిగినమ్మకు కడుపుల శృంగారం
377. ఏరు ఏడామడ ఉండగవే పంచవిప్పి చంకన వెట్టుకొని పోయినట్లు

379.వీరు దాటి తెప్ప తగలేసినట్లు

380.వీరు ముందా, వీరువాక ముందా?

381.వీలడానికి ఊళ్ళులేక పోయినా, ఎత్తుకు తివడానికి ఎన్నో

382.వీటి ఊతకు, లంక మేతకు సరి

383.వీరు ఎన్ని వంకలు తిరిగినా చివరకు సముద్రంలో పడాల్సిందే

384.వీపాటు తప్పినా పాపాటు తప్పదు

385.ఎవరి పాపాన వాళ్లే పోతారు

386.ఏడ్చేదాని మొగుడొస్తే నా మొగుడొస్తాడు

387.ఏలేవాడి ఎద్దు పోతేనేం, కాసేవాడి కన్నుపోతేనేం

388.ఐపా వైపా

389.ఐశ్వార్యానికి అంతులేదు

ఒ ఓ ఔ

389.ఒక కంచాన తిని ఒక మంచాన పడుకునేవారు.

390.ఒక కంటి సున్నం ఒక కంటి వెన్న పెట్టుకున్నట్లు.

391.ఒకరిద్దర్ని చంపితేకాని వైద్యుడు కాడు.

392.ఒక వరలో రెండు కత్తులిమడవు.

393.ఒకరి కలిమికేడిస్తే ఒక కన్ను పోయింది. తన కలిమికేడిస్తే రెండోకన్ను పోయింది.

394.ఒకపూట తినేవాడు యోగి, రెండు పూటలా తినేవాడు భోగి, మూడు పూటలా తినేవాడు రోగి.

395.ఒకవాడు ధారణ, ఒకనాడు పారణ.

396.ఒక కొడుకు కొడుకూ కాదు. ఒక కన్ను కన్నూ కాదు

397.ఒళ్ళు ఎగిరిన్న కాని మెట్టెలకు కంది పోయిందట.
398.ఒక చెంప కొడితే పాలు, ఒక చెంప కొడితే నీళ్ళు.
399.ఒక చేత పసుపు, ఒక చేత ముసుగు.
400.ఒక చెయ్యి తడితే చప్పుడవుతుందా?
401.ఒక చేతి వేళ్ళే ఒకటిగా లేవు.
402.ఒకణ్ణి చూస్తే పెట్టబుద్ది. ఇంకొకణ్ణి చూస్తే మొట్టబుద్ది.
403.ఒకనాటి భోగం ఆరునెల్ల రోగం.
404.ఓటి కుండలో నీళ్ళు పోసినట్లు.
405.ఓడ ఎక్కేదాకా ఓడ మల్లన్న, ఓడ దిగాక బోడి మల్లన్న.
406.ఓడలు బండ్లవుతాయి, బండ్లు ఓడలవుతాయి.
407.ఓపలేని అత్తకు ఒంగలేని కోడలు.
408.ఓరి తక్కువని గుడ్డిదాన్ని వెళ్ళాడితే పొంత కుండలన్నీ పగుల గొట్టిందట.
409.ఒక్క దెబ్బకు రెండు పిట్టలు.
410.ఒక్కొక్క రాయి తీస్తుంటే కొండైనా తరుగుతుంది.
411.ఒజ్జల పుచ్చకాయ.
412.ఒల్లని మొగుడికి తలంబ్రాలు పోసినట్లు.
413.ఒళ్ళో గింజలున్నా వద్ద భార్య ఉన్నా ఊరుకోబుద్ధికాదు.
414.ఒళ్ళో పెడుదునా, దళ్ళో పెడుదునా అన్నట్లు.
415.ఓడు ఓడంటే కంచమంతా ఓడన్నట్లు.
416.ఒక ఊరి కావు, మరొక ఊరికి వెట్టి.
417.ఔనన్నా కాదన్నా అత్తకే అధికారం కాని కోడలికేముంది?
418.ఔషధం కానిది అవనిలో లేదు.
419.ఒకటి చెయ్యబోతే మరొకటి అయినట్లు.

420.ఒకనాటి వెళ్ళికి మొగమంతా కాటిక.

421.ఓవలేని అత్తకు ఒంగలేని కోడలు.

422.ఓంకారం రానివాడు ఒంట్లు గుణించినట్లు.

క కా కు ఖ

423.కంచం అమ్మి మెట్టెలు కొన్నట్లు.

424.కంచు మ్రోగినట్లు కనకమ్ము మ్రోగునా.

425.కంటికి రెప్ప, కాలికి చెప్ప.

426.కంఠ గీత ప్రాణం.

427.కళ్ళారే అమ్మ ఇల్లార్పుతుంది.

428.కందకు లేని దురద కత్తిపీటకెందుకు?

429.కంబళ్ళో తింటూ రోమాలు లెక్కించినట్లు.

430.కక్కిన కూటికి ఆశపడ్డట్లు.

431.కట్టె వంక పొయ్యి తీరుస్తుంది.

432.కడవంత గుమ్మడి కాయైనా కత్తిపీటకు లోకువే.

433.కడువు కూటికేడిస్తే కొవ్వ పూల కేడ్చిందటు.

434.కడువు నిండిన దేరం.

435.కడువు నిండిన వాడికి గారెలు చేదు.

436.కడువులో లేంది కావలించుకుంటే వస్తుందా?

437.కతల మారి మొగుడు కమ్మలు చేయిస్తే అప్పల కూటి మొగుడు అమ్ముకు తిన్నాట్ట.

438.కతికితే అతకదు.

439.కత్తిపోటు తప్పినా కలం పోటు తప్పదు.

440.కథకు కాళ్ళు లేవు, ముంతకు చెవులు లేవు.

441. కథ కంచికి, మన మింటికి.

442. కననిది బిడ్డాకాదు, కట్టుంది బట్టాకాదు.

443. కమ్మగుట్టు గడపదాటదు.

444. కమ్మని, తుమ్మని నమ్మరాదు.

445. కర్ణుడు లేని భారతం, శాంతి లేని కషాయం.

446. కర్రలేని వాణ్ణి గొర్రె అయినా కరుస్తుంది.

447. కలవారి ఆడపడుచుకు కాకర కాయైనా కానరాదు.

448. కలహమున్న కొంపలో కట్టుబట్టలుండవు.

449. కలవారి ఇంటికి కటగొట్టు కోడలు కన్నా పేదవారింటికి పెద్దకోడలవడం మేలు.

450. కలిగిన వారికి అందరూ చుట్టాలే.

451. కలిమిలేములు కావడి కుండలు.

452. కల్పవృక్షం క్రింద గచ్చపొద, మంచి గంధం చుట్టూ నాగు పాము.

453. కత్తికి మెత్తన, అత్తకు మంచి లేదు.

454. కడుపు చించుకుంటే కాళ్ళమీద పడుతుంది.

455. కట్టిన ఇల్లు, పెట్టిన పాయ్యి.

456. కట్టుకున్న మొగుడు, పెట్టుకున్న నగలు.

457. కంది పండితే కరువు తీరుతుందట.

458. కంసాలి కూడు కాకులు కూడా ముట్టవు.

459. కట్టుకున్న భార్య అయినా చెయ్యాలి. కన్నతల్లి అయినా చెయ్యాలి.

460. కడచిన దానికి వగచిన లాభమేమిటి?

461. కడుపా, చెరువా ?

462.కడుపు కాలి ఏడుస్తుంటే మనోవర్తి ఏమిస్తావన్నదట.

463.కడుపుతో ఉన్నమ్మ కనక మానదు, ఒండుకున్నమ్మ తినక మానదు.

464.కడుపే కైలాసం, ఇల్లే వైకుంఠం.

465.కత్తి మీద పాము.

466.కదిపితే కందిరీగలు తుట్టె.

467.కదిలిస్తే గచ్చపాద.

468.కదురూ, కవ్వం ఆడినే కరువే లేదు.

469.కథలెల్లా వెతలాయె, కావురాలు రెండాయె.

470.కన్నతల్లి కైనా కమమరుగుండాలి.

471.కన్నతల్లి తట్టి గమిడిదాటుదు.

472.కన్నతల్లివి కాళ్ళు మట్టి తుడ్చి, పినతల్లికి పిండప్రదానం చేసినట్లు.

473.కన్నతల్లి బంగారమైనా కంపాలి వదలదు.

474.కమముకి కాకర, భోగికి పాట్లు.

475.కమము వాడు కాకైనా ప్రయాణం చెయ్యదు.

476.కన్నీళ్ళ పోయిరా కనక తింగమా అంటే చేసుకున్న కర్మకా శంఖు తింగమా అన్నాట్ట.

477.కయ్యానికైనా, వియ్యానికైనా నము ఉజ్జీ ఉండాలి.

478.కరణానికి తిట్టుదోషం, చాకలికి ముట్టుదోషం లేదు.

479.కరణాన్ని, కంపాలిని కాటికి పోయినా నమ్మరాదు.

480.కరమంటే కప్పకు కోపం, విడమంటే పాముకు కోపం.

481.కర్ర విరగకుండా, పాము చావకుండా.

482.కరిమింగిన వెలగవందు.

483. కక్కొచ్చినా, కళ్యాణమొచ్చినా ఆగదు.

484. కష్టాలు కలకాలం కావురముండవు.

485. కంచి గరుడసేవ.

486. కాంత, కనకాలే కయ్యానికి మూలం.

487. కాకి గూటిలో కోకిలలాగా.

488. కాకి పిల్ల కాకికి ముద్దు.

489. కాలే కడుపుకు మండే గంజి.

490. కార్తెముందర ఉరిమినా, కార్యం ముందు తొందరపడినా చెడుతుంది.

491. కాగల కార్యం గంధర్వులే తీరుస్తారు.

492. కామన్నది కాక మానదు.

493. కష్టవడి ఇల్లుకట్టి, కల్లుతాగి తగుల బెట్టినట్లు.

494. కవిత వేర్పు యతి కూర్పే చెపుతుంది.

495. కాకి గోల.

496. కాచిన చెట్టుకే కర్ర దెబ్బలు.

497. కామమ్మ మొగుడంటే కాబోలు అనుకున్నాను, కాదంటే కావడి, కుండలు ఒకటేయండి.

498. కామానికి కళ్ళు లేవు. గుడిపేటికి గుణమూ లేదు.

499. కాలం, కర్మం కలిసి రాకపోతే కమల చాంధవుడి కైనా కష్టాలు తప్పవు.

500. కలిసివచ్చే కాలానికి వడిచి వచ్చే బిడ్డలు వుడతారు.

501. కందు చెప్పిన వాడే కవ్వి వందిని పాడిచిన వాడే బంటు.

502. కందకు లేవి దురద చామకెందుకు.

503. కరువులో అధిక మాసం.

504. కన్ను ఎర్రబడ్డా, మిన్ను ఎర్రబడ్డా కారక మానదు.
505. కన్ను చూసి కాటుక, పిర్ర చూసి పీట.
506. కన్నేల పోయెనోయి కనక లింగమా అంటే చేసుకున్న కర్మ మోయి శంభులింగమా అన్నాట్ట.
507. కర్మ చండాలుడి కంటే జాతి చండాలుడు మేలు.
508. కర్ర వంక పొయ్యి తీరుస్తుంది.
509. కలకాలం బతికినా కాటికి పోక తప్పదు.
510. కలలో జరిగింది ఇలలో జరగదు.
511. కలిపి కొట్టరా కావేటి రంగా.
512. కలిమి ఉన్నంత నేపు బలగం, కండ ఉన్నంతనేపే మిండడు.
513. కలుపు తీసిన చేను కనుల పండుగ.
514. కవితకు మెప్పు, కాంతకు కొప్పు అవసరం.
515. కష్టం కూలీది, ఫలితం కామందుది.
516. కష్టపడి సుఖపడమన్నాడు.
517. కాకిపిల్ల కాకికి ముద్దు.
518. కాకి ముక్కుకు దొండపండులాగ.
519. కాకుల్ని కొట్టి గద్దలకు వేసినట్లు.
520. కాకుల్లో తెలుపు, అల్లుళ్ళలో మంచి ఉండదు.
521. కాకై కలకాలం ఉండేకంటే హంసై ఆరునెలలున్నా చాలు.
522. కానున్నది కాక మానదు. రానున్నది రాక మానదు.
523. కామిగాక మోక్ష కామిగాడు.
524. కారణం లేని కార్యం, పూర్ణం లేని బూరె, వీరణం లేని పెళ్ళి ఉండవు.
525. కార్యం వాడు తలొంచుకుంటే కలకాలం తలెత్తుకు తిరగ

పచ్చు.

526. కాలికి చుట్టుకున్న పాము కరవక మానదు

527. కాలికి దూరమైతే కంటికి దూరమా.

528. కాలికోసం చెప్పులు ఒళ్ళో పెట్టుకోవాలి.

529. కాలికి వేస్తే వేలికి, వేలికి వేస్తే కాలికి.

530. కాలు కాలిన పిల్లిలాగా.

531. కాలు, చెయ్యి ఉన్నంత కాలం కాలం గడుస్తుంది.

532. కాలు జారితే తీసుకోగలం గాని నోరు జారితే తీసుకోగలమా.

533. కాలు పట్టుకొని లాగితే చూరు పట్టుకొని వేళ్ళాడినట్లు.

534. కాలు తొక్కిన వేళ, కంకణం కట్టిన వేళ మంచిది కానాలి.

535. కాళ్ళు దగ్గర కొచ్చిన బేరం కాశికి వెళ్ళినా దొరకదు.

536. కాళిదాసు కవిత్వం కొంత నా వైత్యం కొంత.

537. కాశికి పోయినా కర్మం తప్పదు.

538. కాసుకు గతిలేదు. కోటికి కొడి వేశాట్ట.

539. కాలబెట్టి నేల రాచినట్లు.

540. కర్రలేని వాణ్ణి గొర్రైనా కరుస్తుంది.

541. కాలు కాలిన పిల్లి.

542. కాస్త ఓడంలే కంచమంతా ఓడన్నట్లు.

543. క్రింద పడ్డా పై చెయ్యి అన్నట్లు.

544. కీలెరిగి వాత పీలెరిగి మాట.

545. కీడించి మేలెంచ మన్నారు.

546. కుంచాలమ్మ కూడబెడితే మంచాలమ్మ మాయం చేసిందంట.

547. కుంజర యూథమ్ము దోమ కుత్తుక తొచ్చినట్లు.

548.కుక్కకాటుకు చెప్పు దెబ్బ.
549.కుక్కకు పెత్తనమిస్తే కుండలు కెలకదా!
550.కుక్క గోవు కాదు, కుందేలు పులి కాదు.
551.కుక్కతోక పట్టి గోదావరీదినట్లు.
552.కుక్క తోక ఎప్పుడూ వంకరే.
553.కుక్కను చంపిన పాపం గుడికట్టినా పోదు.
554.కుక్క ముట్టిన కుండ అక్కరకు రాదు.
555.కుడితే తేలు, కుట్టకుంటే కుమ్మరి పురుగు.
556.కుడిచి కూర్చున్నమ్మ కూతురి పిర్రలు తెగ చెక్కిందట.
557.కుడిచేత చేసిన దానం ఎడమచెయ్యి ఎరగరాదు.
558.కుదిరింది వైద్యం, మానింది మందు.
559.కుమ్మరికి కుండ కరువు, సాలెకు బట్ట కరువు
560.కుర్రకాకికి ఏమి తెలుసురా ఉండేలు దెబ్బ.
561.కులమింటి కోతైనా మేలు.
562.కులమెరిగి చుట్టం, స్థలమెరిగి వాసం.
563.కుల విద్యకు సాటిలేదు గువ్వలచెన్నా.
564.కూచివూడి కుక్క మొరిగినా సంగీతమే.
565.కూర్చుంటే లేవలేదు, కూటి కుండ దించలేదు వాడు కొట్టాస్తడే, వాకు నవ్వాస్తదే.
566.కూటికి తక్కువైనా కులానికి తక్కువా.
567.కూటికోసం కోటి విద్యలు.
568.కూరకు తాలింపు, గుడ్డకు జాడింపు.
569.కూర్చొని తింటుంటే కొండైనా కరిగిపోతుంది.
570.కూర్చొన్న వాడికి కుప్పలు, తెలియని వాడికి తిప్పలు.

571.కూసే గాడిద వచ్చి మేసేగాడిదను చెడగొట్టిందటు.

572.కృష్ణస్నానానికి కొండుళ్ళొట్లు ఆడ్డా.

573.కొంగకు ఒక చెరువు లేదు, కోమటికి ఒక ఊరూ లేదు.

574.కొంగ జపం చేపల కోసమే.

575.కొండంత దేవుడికి కొండత పత్రి పెట్టగలమా.

576.కొంగు తగిలితే చాలు, కోటి వరహాలు.

577.కొండ అద్ద మందు కొంచమై ఉండదా.

578.కొండ కశ్చెలు, కోనేటి నీళ్ళు మోసినట్లు.

579.కొండకు వెంట్రుక కడితే వస్తే కొండ వస్తుంది, పోతే వెంట్రుక పోతుంది.

580.కొండవాలికకు మందువేస్తే ఉన్నవాలిక ఊడిందటు.

581.కొండ మంగలాడు గొరిగినట్లు.

582.కొట్టినా వంగని కొడుకు, తిప్పినా తిరగని మీసం వ్యర్థం.

583.కుంటి కులాసం, ఇంటికి మోసం.

584.కుందేటి కొమ్ము.

585.కుడువబోతూ కూరాకు రుచి అడిగినట్లు.

586.కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు.

587.కొండవీటి చేంతాడు.

588.కొత్తొక వింత పాతొక రోత.

589.కొత్త చిచ్చుగాడు పొద్దెరగడు.

590.కొన్నది వంకాయ, కొసిరేది గుమ్మడికాయ.

591.కొరివితో తల గోక్కున్నట్లు.

592.కోడలికి బుద్ధి చెప్పి అత్త రంకు పోయిందటు.

593.కోడలు కొడుకును కంటానంటే వద్దనే అత్త ఉంటుందా!.

594. కోతికి కొబ్బరికాయ దొరికినట్లు.

595. కోతి పుండు బ్రహ్మరాక్షసి.

596. కోమటి సాక్ష్యం.

597. కోడిగుడ్డంత బంగారం లేనివాడున్నాడా?.

598. కోడి, కుంపటి లేకపోతే తెల్లవారదా?

599. కోమటికి లేమి కంసాలికి కలిమి ఉండదు.

600. కులం తప్పినవాడు బంతికి ముందు, కూరగాయలవాడు సంతకు ముందు.

601. కూనలు కూటికేడుస్తుంటే, అవ్వరంకు మొగుడికేడ్చిందట.

602. కూలి ఎంతైనా కూడుకాదు.

603. కూరిమి కల దినములలో నేరము లెన్నడు కలుగనేరవు

604. కూలి చేస్తే గడవంది కూర్చుంటే గడుస్తుందా.

605. కూనుముండ నోరు కుట్టి పెట్టినా నిలవదు.

606. కృత్తికలో విత్తితే, కుత్తుకలు నిండవు.

607. కొంగు తడిస్తే చలిగాలి కోకంతా తడిస్తే చలేమిటి.

608. కొండ మంగలి క్షవరం.

609. కొండలు మింగేవాడికి గోవురాలడ్డమా.

610. కొండమీద గోలేమిటంటే కోమట్ల రహస్యాలన్నాట్ట.

611. కొండలా వచ్చి మంచులా తేలినట్లు.

612. కొండవీటి చాంతాడు.

613. కొంప తీస్తావా రామన్నా అంటే అందుకు సందేహమా అన్నాట్టా.

614. కొంగకు ఒక చెరువూ లేదు, కోమటి కొక ఊరూలేదు.

615. కొండంత మొగుడు పోగా పిడికెడు బొచ్చుకేడ్చిందట.

616.కొంప అంటుకుపోతుంటే నీళ్ళ బాన నిప్పు దగ్గర పెట్టిందట.

617.కొక్కిరాయి, కొక్కిరాయి ఎందుకు పుట్టావంటే చక్కని వాళ్ళను ఎక్కిరించడానికి అన్నదట.

618.కొడుకు మనవాడైనా కోడలు మనదవుతుందా.

619.కొడుకు ముద్దు, కోడలు మొద్దు.

620.కొత్త అప్పకు పోతే పాత అప్ప పైన పడిందట.

621.కొత్త ఆవకాయ, కొత్త పెళ్ళాము రుచి.

622.కొత్తగా సిరివస్తే, అర్ధరాత్రి గొడుగు పట్టమన్నాట్ట.

623.కొత్త వైద్యుడి కన్నా పాతరోగి మేలు.

624.కొన్నాళ్ళు చీకటి, కొన్నాళ్ళు వెన్నెల.

625.కొప్ప ఉన్నామె ఎటు తిప్పినా అందమే.

626. కొమ్ములు చూచి బేరమాడినట్లు.

627.కొయ్యరా కొయ్యరా పోలిగా అంటే టంగుటూరి మిరియాలు తాటికాయంత అన్నట్టు.

628.కో అంటే కోటిమంది.

629.కోటలో పాగా వేసినట్టు.

632.కోడలా కోడలా నీభోగమెన్నాళ్లే అంటే మా అత్తే మాల పల్లికి పోయొచ్చిందాకా.

633.కోడలు కొట్టిన కుండ కొత్త కుండ, అత్త కొట్టిన కుండ అడుగోటి కుండ.

634.కోతికి పుండైతే గోకా నాకా.

635.కోర్టు కెక్కిన వాళ్ళు ఒకడు ఆవుకొమ్మును పట్టుకుంటే ఇంకొకడు తోక పట్టుకుంటే మధ్య వకీలు పాదుగు దగ్గర కూర్చున్నాట్ట.

636.కోరి పిల్ల నిస్తామంటే కులం తక్కువ అన్నాట్ట.

637.కోల ఆడితే కోతి ఆడుతుంది.

638.ఖానా నహీ ఎల్లీకి బులావ్.

639.కూపస్థమండూకం.

గ గా గు గే గో

639.గంగగోవు పాలు గంటెడైనను చాలు కడివిడైనను ఏమి ఖరము పాలు

640.గంగకు ఇద్దరి మేలు, అద్దరి కీడునుంగలదే.

641.గంగకు, సొంగకు, ఒంగకు తప్పలేదు

642.గంగ స్నానం తుంగా పానం.

643.గంజాయి వనంలో తులసిమొక్కలాగా

644.గంజిలోకి ఉప్పేలేకుంటే పాలల్లోకి పంచదార కావాలన్నాట్ట.

645.గండం గడిచి పిండం బయట పడినట్లు.

646.గంతకు తగిన బొంత.

647.గంతా బొంతా కలిసి గాడిద మోతైనట్లు

648.గచ్చ పాదలాగా

649.గజం మిధ్య, వలాయనం మిధ్య అన్నట్టు

650.గజ్జి ఉన్నవాడికి లజ్జ ఉండనట్లు

651.గట్టిని విడిచి పాట్టుకు పోరాడినట్లు

652.గడించే దొకడు, గుణించే దొకడు

654.గయ్యాళి, గచ్చపాద ఒకటే.

654.గరుడాయ లెస్స అంటే శేషాయలెస్స అన్నాట్ట.

655.గాజుల బేరం భోజనానికి నరి.

656.గాడి తప్పిన బండి లాగా

657.గాడిదకు గడ్డివేసి ఆవును పాలిమ్మన్నట్లు

658.గాడిద గుడ్డు గరుడ స్తంభం

659.గాడిద పిల్ల కోమలం

660.గాడిద పుండుకు బూడిద మందు

661.గాఢాలింగన సౌఖ్యం, ప్రౌఢాంగన ఎరుగుగాని బాల ఏమెరుగు?

662.గాదెక్రింద వంది కొక్కులాగా

663.గాదెలో గింజలు గాదెలో ఉండాలి బిడ్డలు మాత్రం దుడ్డుల్లాగా ఉండాలి.

664.గాలికి పుట్టి ధూళికి పెరిగినట్లు

665.గాలికి పోయే కంపను కాలికి తగిలించుకున్నట్లు

666.గాలికి పోయిన వేలపిండి రామార్పణమన్నట్లు

667.గాలిపాటు, కలిమితేట

668.గాలిని మూటగట్టినా గయ్యాళి నోరు కట్టలేరు

669.గాలిలో దీపం పెట్టి దేవుడా నీ మహిమన్నట్లు

670.గాలి మేడలు కట్టినట్లు

671.గతిలేనమ్మకు గంజే పానకం

672.గానుగలో చెయ్యిపెట్టి పెరుమాళ్ళు కృప అన్నాట్ట.

673.గంగలో అస్థికలు గయలో పిండం

674.గంగలో మునిగినా కాకి హంస అవుతుందా.

675.గంజి తాగినా లంజ కావాలన్నాట్ట

676.గంధపు పొడి పోసినా గాడిద గాడిదే

677.గత జల సేతు బంధనం

678.గతించిన దానికి చింతించిన ఏల

679.గద్దెకు పోతే సుద్దులకు తక్కువే.

680.గర్భాదానంనాటి కబుర్లు లంఖణాలలో తలచుకున్నట్లు.

681.గాడిదకేం తెలుసు గంధపు పొడి వాసన.

682.గానుగెద్దులాగా

683.గుండ్లు తేలి బెండ్లు మునిగినట్లు.

684.గుడ గుడ శబ్దం కుండకు నష్టం.

685.గుడ్డకు బాడింపు, కూరకు తాలింపు, కోడలికి సాధింపు లేకపోతే ఇంపులేదు.

686.గుడి మింగేవాడికి గుళ్ళో లింగమోలెఖ్ఖా.

687.గుళ్ళో దేవుడికి నైవేద్యం లేకున్నా పూజారి పులిహోర కేడ్చాట్ట.

688.గుడ్డెద్దు చేలో పడ్డట్టు.

690.గుడ్డి కన్నా మెల్ల మేలు.

691.గుడ్డికన్ను మూసినా ఒకటే, తెరిచినా ఒకటే.

692.గుడ్డొచ్చి పిల్ల నెక్కిరించినట్లు.

693.గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లు.

694.గురిగింజ ముడ్డిక్రింద నలుపెరగదు.

695.గురువుకు మించిన శిష్యుడు.

696.గురువులేని విద్య గుడ్డి విద్య.

697.గువ్వ గూడెక్కె, అవ్వ మంచమెక్కె.

698.గూళ్లో దీపం నోట్లో ముద్ద.

699.గొడ్డుకొక దెబ్బ, మనిషికొక మాట.

700.గొడ్రాలికేం తెలుసు బిడ్డనొప్పి.

701.గొడ్డొచ్చినవేళ బిడ్డొచ్చిన వేళ.

702.గొర్రెకు బెత్తెడే తోక.

703.గొర్రెకసాయి వాళ్లే నమ్ముతుంది.

704.గొల్లల గోత్రాలు గొర్రెల కెరుక, గొర్రెల గోత్రాలు గొల్లల కెరుక.

705.గొల్ల నుద్దులు, పిల్ల ముద్దులు.

706.గొళ్ళెంలేని తలుపు, కళ్లెం లేని గుర్రం.

707.గోచికి పెద్ద, అంగవస్త్రానికి చిన్న.

708.గోరుచుట్టుపై రోకటి పోటు.

709.గోరంత దీపం కొండంత వెలుగు.

710.గోరింతలు కొండంతలు చేసినట్లు.

711.గోవులను కోసి చెప్పులను దానం చేసినట్లు.

712.గొంగట్లో అన్నం తింటూ వెంట్రుక లేరుకున్నట్లు

713.గొంతులో పచ్చివెలక్కాయ పడ్డట్లు.

714.గోకుడుకు గీకుడే మందు.

715.గోచిపాతరాయుడు దొంగలకు మిండడు.

716.గోచి పాతకు మించిన దరిద్రం లేదు.

717.గోడ మీది పిల్లి వాటు.

718.గ్రాసం లేని కొలువు. రసం లేని కావ్యం.

719.గోవులేని ఊళ్ళో గొడ్డు గేదే శ్రీమహాలక్ష్మి.

720.గ్రాసంలేని బంటుకు రోషం ఎక్కువ.

ఘ ఘో

721.ఘంటాకర్ణుడికి అష్టాక్షరి ఉపదేశం చేయబోయినట్లు.

721.ఘడియ తీరుబాటు లేదు, దమ్మిడీ ఆదాయం లేదు.

722.ఘడియకు హోజీ, ఘడియకు ఫాజీ

723. ఘోటక బ్రహ్మచారి.

"చ" "ఛ" జ

725. చంక ఎక్కిన పిల్ల చచ్చినా దిగదు.
726. చంకలో పిల్ల నుంచుకొని నంతంతా వెతికి నట్లు.
727. చంకన పిల్ల కడుపులో పిల్ల.
728. చంద్రుణ్ణి చూచి కుక్కలు మొరిగినట్లు.
729. చంద్రుడికో నూలు పోగు.
730. చక్కగా కూకోరా చాకలి నాయుడా, అంటేవిన్నా వటోయ్ ఈడగ నాయుడా మంగలి నాయుడి సరసమన్నాట్ట.
731. చచ్చిన వాడు ఏడ్చినా రాడు.
732. చక్కదనాలకు కొట్టి పిట్ట, సంగీతానికి గాడిద
733. చచ్చేవాడి పెళ్ళికి వచ్చినంత కట్నం.
734. చచ్చేటప్పుడు సంధి మంత్రం.
735. చచ్చేటప్పుడు శంభో శంకరా అంటే.
736. చదవేస్తే ఉన్నమతి పోయినట్లు.
737. చక్కనమ్మ చిక్కినా అందమే.
738. చదవేస్తే ఉన్నమతి పోయింది.
739. చక్రవర్తి చేస్తే శృంగారం,అదే చాకలి చేస్తే వ్యభిచారం.
740. చచ్చిం తర్వాత తెలుస్తుంది శెట్టి బండారం.
741. చచ్చిం తర్వాత తెలుస్తుంది శెట్టి చేసిన ధర్మం.
742. చచ్చిన వాడి కండ్లు పత్తి కాయలంత.
743. చచ్చేదాకా బ్రతికితే పెళ్ళి చేస్తానన్నాట్ట.
744. చదవక ముందు కాకర కాయ, చదివిన తర్వాత కీకర కాయ.

745. చదివేది రామాయణం, పడగొట్టేది దేవాలయం.
746. చచ్చేటప్పుడు సంధ్య మంత్రమా?
747. చచ్చే కాలానికి సత్యభామ వేషం వేసినట్లు.
748. చదువురాని మొద్దు, కదల లేని ఎద్దు.
749. చద్ది కూడు తిన్నమ్మ మొగుడి ఆకలి ఎరుగదు.
750. చన్ను కుడిచి రొమ్ము గుద్దినట్లు.
751. చల్లకుండకు, చంటి బిడ్డకు చాటుండాలి.
752. చల్లకొచ్చి ముంత దాచట మెందుకు
753. చవి ఎరిగిన కుక్క చావ గొట్టినా పోదు.
754. చద్దామని చద్ది అన్నం తింటే చల్లగా నిద్ర వచ్చిందట.
755. చాకలి అత్త, మంగలి మామ, కొడుకు సాలెవాడైతేనేం, సాతానోడైతేనేం.
756. చాకలిది నందెరుగదు, మాలది మంచమెరుగదు.
757. చాకలి, మంగలి పొత్తు ఇంటికి రాదు విత్తు.
758. చాదస్తం మొగుడు చెపితే వినడు, చెప్పకుంటే కరుస్తాడు.
759. చావుకన్నా గండంలేదు, గోచిపాత కన్నా దరిద్రం లేదు.
760. చావు కబురు చల్లగా చెప్పాడు.
761. చావుకు పెడితే గాని లంఖణాలకు రాదు.
762. చావు తప్పి కన్ను లొట్ట బోయినట్లు.
763. చదువూలేదు, సంధ్యాలేదు, సంతానం మాత్రం మెండు.
764. చనువు చేసిన ఆలు చంక నెక్కుతుంది.
765. చన్నీళ్ళకు వేణ్ణీళ్ళు తోడు.
766. చల్లా చేయి గొల్లాభామా, ముడ్డీ తివ్వూ ముసలిభామ.
767. చాకలి కొత్త, మంగలి పాత.

768. చాకిరేడు తిని చెడ్డాడు, వాకిలి దాటి పడ్డాడు.
769. చాలుపై చాలు దున్నితే చచ్చు చేనైనా పండుతుంది.
770. చచ్చే కాలానికి సమర్థ కట్నాలు.
771. చావుదలకు లావు దుఃఖం
772. చిత్తం శివుని మీద, భక్తి చెప్పుల మీద.
773. చిన్న పామైనా పెద్ద కర్రతో కొట్టాలి.
774. చెట్టు చెడే కాలానికి కుక్కమూతి పిందెలు పుడతాయి.
775. చిన్నక్క చిలక, పెద్దక్క గిలక, చూస్తే చుక్క, రేగితే కుక్క.
776. చిన్న ఇల్లు కట్టుకున్నా పెద్ద కావురం చెయ్యాలి.
777. చిలక ముక్కుకు దొండ పండు.
778. చిలుమొదిల్తే గాని చిద్ర మొదలదు
779. చిల్లర శ్రీ మహాలక్ష్మి.
780. చేసేవి శివ పూజలు దూరేవి దొమ్మరి గుడిసెలు.
781. చిల్లి కాదు, తూటు అన్నాట్ట.
782. చింత చచ్చినా పులుపు చావదు.
783. చిత్త కార్తెలో కుక్కల్లాగా.
784. చిత్త బిల్లు, స్వాతి వాన
785. చిదంబర రహస్యం.
786. చిలికి చిలికి గాలి వాన అయినట్లు.
787. చిన్నవాడు తింటే చిరుతిండి, అదే పెద్ద వాళ్ళు తింటే ఫలహారం.
788. చికటి కొన్నాళ్లు, వెన్నెల కొన్నాళ్ళు.
789. చీటికి ప్రాణం వ్రాలు.

790. చీమలు పెట్టిన పుట్టలు పాముల కిరవైనట్లు.
791. చూడ చుట్టము, మొక్క దైవము లేదు.
792. చెల్లె వంగనిది మానై వంగుతుందా.
793. చెట్టు ముందా విత్తు ముందా అన్నట్లు.
794. చేసిన పాపం చెపితే పోతుంది.
795. చీర సింగారించేటప్పటికి పట్నం కొల్ల బోయిందట.
796. చూస్తే నీది, చూడకుంటే నాది.
797. చెడిపోయి చెన్నపట్నం చేరమన్నాట్ట.
798. చెడిపోయి స్నేహితుడింటికి వెళ్ళొచ్చు గాని చెల్లెలింటికి వెళ్ళకూడదు.
799. చెప్పక్రింది తేలు లాగా.
800. చెప్పే వాడికి సిగ్గు లేకపోతే వినే వాడికైనా వివేకముండొద్దా.
801. చెరుకా బెల్లం పెట్టమంటే పెడుతుందా?
802. చెవిటి వాడి ముందు శంఖమూదినట్లు.
803. చెవుడు చెవుడంటే తవుడు తవుడన్నాట్ట.
804. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకుంటే లాభమేమిటి?
805. చేనుకు గట్టు, ఊరికి కట్టు ఉండాలి.
806. చేనుకున్న వారికి చేనుకున్నంత మహాదేవ.
807. చూచిగాని తాగకూడదు, చదివి గాని నంతకం పెట్టగూడదు.
808. చూపితే మానం పోయె, చూపక పోతే ప్రాణం పోయె.
809. చెడిబ్రతికిన వాడి చెంపలు చూడు, బ్రతికి చెడిన వాడి బట్టలు చూడు.
810. చెప్పడం సులభం చేయడం కష్టం.
811. చెప్పడు మాటలు చేటు.

812. చెరువు నిండితే కప్పలు చేరతాయి.

813. చెరపకురా చెడేవు.

814. చెరువు మీద అలిగి ముడ్డి కడుక్కోకుండా పోయినట్లు.

815. చెలిమితో చేదు తినిపించవచ్చుగాని, బలిమితో పాలు తాగించలేము.

816. చెల్లని కాసుకు గీత లెక్కువ.

817. చెవి దగ్గర జోరీగలాగా.

818. చెవుల పిల్లి ఎదురైతే చేటు వస్తుంది.

819. చిత్తలో చల్లితే చిత్తుగా పండుతుంది.

820. చీకట్లో చిందులు తొక్కినట్లు.

821. చీర సింగారించేసరికి ఊరు మాటు మడుగుతుంది.

822. చుట్టం మీద తీపా బియ్యం మీద తీపా.

823. చుట్టమై చూడవస్తే దయ్యమై పట్టుకున్నాట్ట.

824. చూచి రమ్మంటే కాల్చి వచ్చినట్లు.

825. చెట్టు నాటిన వాడు నీళ్ళుపోయడా.

826. చెట్టును బట్టి కాయ.

827. చెట్టు పేరు చెప్పి కాయలమ్ము కున్నట్లు.

828. చెయ్యి దాచుకోగలంగాని కులం దాచుకోగలమా.

829. చెరువుకు చేరువగాను, చుట్టాలకు దూరంగాను ఉండాలి.

830. చేతగానమ్మకు శౌర్య మెక్కువ.

831. చేతగాని మొగుడు ఇంట్లో ఉన్న ఒకటే వీధిలో ఉన్నా ఒకటే.

832. చేతి చమురు భాగవతం.

833. చేతిలో ఉంటే అర్ధం, చేరువలో ఉంటే వెళ్ళాం.

834. చేదోడు, వాదోడు.

835. చొప్ప వామిలో నిప్ప దాచుకున్నట్లు.

836. చోళ్ళు విసిరే తిరగలి దొన్నలు విసురుతుందా.

837. చెవి కోసిన మేక లాగా.

838. చేట భారతం కంబ రామాయణం.

839. చేటు కాలానికి చెడ్డ బుద్ధులు.

840. చేత కానమ్మకు చేష్టలు మెండు, చెల్లని రూకకు గీతలు మెండు.

841. చేసుకున్న కర్మ మోయ్ శంభులింగమా అంటే అనుభవించక తప్పదోయ్ అబ్బులింగమా అన్నాట్ట.

842. ఛీఛీ అనేది ఈ నోరే, శివ శివ అనేది ఈనోరే.

843. ఛీఛీ కుక్కా అంటే ఏమే అక్కా అందట.

844. జీతం, బత్తెం లేని ఉద్యోగం.

845. జగడ మెట్టా వస్తాది జంగం దేవరా అంటే బిచ్చం పెట్టవే బొచ్చు ముండా అన్నాట్ట.

846. జగమెరిగిన బ్రాహ్మడికి జందెమేల అన్నాట్ట.

847. జన వాక్యం జరగక తప్పదు.

848. జననినీ ధరణినీ నమ్మి చెడినవారు లేరు.

849. జన్మాని కంతా శివరాత్రి అన్నట్లు.

850. జయ మున్నంత వరకూ భయం లేదు.

851. జరుగు బాటుంటే జ్వరమున్నంత సుఖంలేదు.

852. జరుగు బాటు తక్కువ. అదిరిపాటు ఎక్కువ.

853. జాతి కొద్ది బుద్ధి, కులం కొద్దీ ఆచారం.

854. జిహ్వాకో రుచి, పుర్రెకో బుద్ధి.

855. జీతగాడికి, నేతగాడికి చావులేదు.

856. జీలకర్ర, సింగి నాదం.

857. జుట్టున్నమ్మ ఎన్ని జడలైనా వేయవచ్చు.

858. జొన్న పెరిగితే జాడు, వరి పెరిగితే వడ్లు.

859. జోగీ జోగీ రాచుకుంటే బూడిద రాలిందట.

860. జంగానికి బిడ్డలు పుట్టితే ఊరందరికీ ఉపాధి.

861. జీవన్మృతులు, మృత జీవులు.

862. జయాపజయాలు దైవాధీనాలు.

863. జిల్లేళ్ళకు మల్లెలు పూసాయా.

864. జీలకర్రలో కర్రలేదు, నేతి బీరలో నెయ్యిలేదు.

865. జానెడు ఇంట్లో మూరెడు కర్ర.

866. జోడు లేని బ్రతుకు, తాడు లేని బొంగరం.

867. జరిగే వరకూ జయభేరి, జరక్కపోతే రణభేరి.

ట ఠ డ ఢ ణ

868. టెంకాయ చెట్టు ఎందుకెక్కావురా అంటే దూడ గడ్డి కోసం అన్నట్ట.

869. టెంకాయ చెట్టుకు మడిగుడ్డ కట్టగానే అది దొంగ కడ్డమా.

870. టాటోడు గాడికి దధ్యన్నం, విశ్వాసపాత్రుడికి చద్ది అన్నం.

871. టంగుటూరి పెద్దమాలను తగవు తీర్చమంటే తనకు ఇద్ద రన్నారట.

872. డబ్బు పాపిష్టిది.

873. డబ్బు లేవి వాడు డుబ్బుకు కొరగాడు.

874. డబ్బుకు, ప్రాణానికి లంకె.

875.డబ్బు సభ గట్టుకు ముద్ద నోటి గట్టుకు.
876.డబ్బు ఇవ్వని వాడు ముందుగా పడవెక్కాట్ట.
877.డబ్బుంటే చాలు కొండమీది కోతైనా దిగి వస్తుంది.
878.డబ్బు ముడ్డిలో దేవుడున్నాడు.
879.డబ్బురాని విద్య దరిద్రానికే.
880.డాబు సరి బావా అంటే డబ్బులేదు మరదలా అన్నాట్ట.
881.డూడూ బసవన్నా అంటే తలూపినట్లు.
882.డవులు దస్తు, పెళ్ళాం పస్తు.
883.ఢిల్లీకి ఢిల్లి పల్లెకు పల్లె.
884.డబ్బిచ్చి తేలు కుట్టించుకున్నట్లు.

త ద న

885.తంగేడు పూచినట్లు.
886.తంగేటి జున్నును దాచడమెందుకు.
887.తడిగుడ్డతో గొంతులు కోస్తారు.
888.తడిసి గాని గుడిసె కట్టదు, తాకిగాని మొగ్గదు.
889.తడిసి ముప్పందుము మోసినట్లు.
890.తద్దినం కొని తెచ్చుకున్నట్లు.
891.తనకు కానిది కూను ముండ.
982.తనకు మాలిన ధర్మం మొదలు చెడ్డ బేరం.
893.తక్కువ నోములు నోచి ఎక్కువ ఫలం రమ్మంటే వస్తుందా.
894.తండ్రి నేద్యం, కొడుకు వైద్యం, కూడు మధ్యం.
895.తంబళ్ళ అనుమానం తలతిక్క.
896.తగు దానికి, మెడ పూసలకు, అమ్మగన్న సంతానానికి,

అయ్య ఇచ్చిన మనువుకు సమ్మ సరిపోయింది.

897.తలుపులేని ఇంట కుక్కలు దూరవా.

898.తన దాకా వస్తే కాని తలనెప్పి బాధ తెలియదు.

899.తన దీపమని ముద్దుపెట్టుకుంటే తన మీసాలు కాలకుండా ఉంటాయా.

900.తన పిల్ల తమిటి కేడిస్తే లంజపిల్ల రాగి రేకుకు ఏడ్చిందట.

901.తన బంగారం మంచిదైతే కంసాలి ఏం చేస్తాడు.

902.తనకు లేదని ఏడిస్తే ఒక కన్ను పోయింది. ఎదుటి వాడి కున్నదని ఏడిస్తే ఇంకోకన్ను పోయింది.

903.తద్దినానికి తక్కువ, మాసికానికెక్కువ.

904.తద్దినం పెట్టేవాడి తమ్ముడి లాగా.

905.తద్దినానికి భోజనానికి పిలిస్తే రోజూ మీ ఇంట్లో ఇట్లాగే జరగాలని దీవించాడట.

906.తన కంపు తన కింపు, ఒకరి కంపు ఓకరింపు.

907.తమ్ముడు తనవాడైనా ధర్మం చెప్పాలి.

908.తలక్రింద కొరివి.

909.తల ప్రాణం తోక కొచ్చినట్లు.

910.తన బలిమికన్నా స్థాన బలం మేలు.

911.తన ముడ్డికాకపోతే కాశీదాకా దేకపున్నాట్ట.

912.తలంత బలగమున్నా తలకొరివి పెట్టేవాడు లేడు.

913.తలలు బోడులైతే తలుపులు బోడులవుతాయా

914.తనయుడి పుటక తల్లికి తెలుసు.

915.తల్లి కడుపు చూస్తుంది, భార్య వీపు చూస్తుంది.

916.తల్లిని చూచి పిల్లను, పాలను చూచి బర్రెను కొనాలి.

917.తల్లిని నమ్మిన వాడు, ధరణిని నమ్మిన వాడు చెడిపోడు.
918.తల్లి పుట్టిల్లు మేనమామ ఎరగడా.
919.తల్లి లేని పిల్ల, ఉల్లిలేని కూర.
920.తల్లి బంగారమైనా కంసాలి దొంగిలిస్తాడు.
921.తలా, తోక లేని కథ, ముక్కు, మొహము లేని పిల్ల.
922.తాజెడ్డ కోతి వనమెల్లా చెరిచిందట.
923.తాటాకు చప్పళ్ళకు కుందేళ్ళు బెదురుతాయా?
924.తాటి చెట్లలో పొద్దుకూకినట్లు.
925.తాతకు దగ్గులు నేర్పినట్లు.
926.తాడెక్కే వాడికి తలదన్నే వాడుంటాడు.
927.తాతాచార్ల ముద్ర భుజం తప్పినా వీపు తప్పదు.
928.తాను తిన తవుడు లేదు, వారాంగనకు వడియాలు కావాలన్నాట్ట.
929.తానుపట్టిన కుందేటికి మూడేకాళ్ళు.
930.తాదూర కంతలేదు, మెడకోడాలు అన్నాట్ట.
931.తన కోపమె తన శత్రువు, తన శాంతమె తనకు రక్ష.
932.తన పుట్టిల్లే తనకు కైలాసం.
933.తనను కట్ట తాళ్ళు తానే తెచ్చుకున్నట్లు.
934.తన పెరటి చెట్టు మందుకు పనికి రానట్లు.
935.తన సొమ్ము అల్లం, పెరవారి సొమ్ము బెల్లం.
936.తన సొమ్ము సోమవారం, మంది సొమ్ము మంగళవారం.
937.తప్ప చేసిన వాడికి అప్ప చేసిన వాడికి ముఖం చెల్లదు.
938.తప్ప లెన్ను వారు తండోప తండాలు.
939.తప్ప లెన్నే వారు తమ తప్పలెరుగరు.

940.తప్పెట కొట్టేవాడు దాసరి, శంఖమూదేవాడు జంగం.

941.తలకు మించిన శిక్ష, గోచికి మించిన దరిద్రం లేదు.

942.తలచి నప్పుడే తాతకు పెళ్ళి.

943.తలకోసి మొలవేసినట్లు.

944.తలంబ్రాలకు, తద్దినానికి ఒకే మంత్రమా.

945. తలరాత ఎవరూ తప్పించ లేరు.

946.తలలో నాలుక, వూసల్లో నాడం.

947.తలవెంట్రుకలంత బలగ మున్నా తలకొరివి పెట్టేవాడు లేడు.

948.తల్లికి కూడు పెట్టని వాడు తగుదునమ్మా అని తగువు తీర్చడానికి వచ్చాట్ట.

949.తల్లి చస్తే తరం బాసే, తండ్రి చస్తే బుణం బాసె.

950.తల్లి తర్పణానికే తక్కువైతే పినతల్లికి పెట్టరా పిండ ప్రదానం అన్నాట్ట.

951.తల్లిని బట్టి పిల్ల, విత్తును బట్టి పంట.

952.తల్లి విషం, పెళ్ళాం బెల్లం.

953. తగిలిన వేలికే మళ్ళీ తగులు తుంది.

954.తాగబోతే మజ్జిగలేదంటే పెరుగుకోసం చిటే రాయమన్నాట్ట.

955.తాగితే గాని మొగ్గడు, తడిస్తే గాని కప్పడు.

956.తాగిన వాడు, తప్పిన వాడు ఒకటే.

957.తాగిన వాడిదే పాటు, సాగిన వాడిదే ఆట.

958.తాటి చెట్టుక్రింద పాలుతాగినా కల్లే అంటారు.

959.తాటి చెట్టు నీడ నీడాకాదు, తగులుకున్న ముండ పెళ్ళామూ కాదు.

960.తాటి చెట్టుకు గంధం వూసినట్లు.

961.తాడు తెంచడానికి ముహూర్తం పెట్టినట్లు.

962.తాడూ లేదు, బొంగరం లేదు.

963.తాతల నాడు నేతులు తాగాం, మా మూతుల వాసన చూడమన్నాట్ట.

964.తాతా తాతా పెళ్ళాడతావా అంటే నాకెవడిస్తాడురా అబ్బాయి అన్నాట్ట.

965.తాను తవ్వుకున్న గోతిలో తానే పడ్డట్టు.

966.తానొకటి తలిస్తే దైవమొకటి తలుస్తాడు.

967.తామరాకుపై నీటి బొట్టులాగా.

968.తాలుగింజ లోయి దాసరి అంటే రాలిన వరకే గోవిందా అన్నాట్ట.

969.తాళం నీ దగ్గర, చెవి నా దగ్గర.

970.తాళి బొట్టు బలంవల్ల తలంబ్రాల వరకూ బ్రతికాట్ట.

971.తాళ్ళపాక వారి కవిత్వం కొంత, తన పైత్యం కొంత.

972.తానే తుమ్మి తానే శతాయుష్షు అనుకున్నట్లు.

973.తావలచింది రంభ, తా మునిగింది గంగ.

974.తింటేగాని రుచి తెలియదు, దిగితేగాని లోతు తెలియదు.

975.తిండికి తిమ్మరాజు, పనికి పోతురాజు.

2075. అంతకు తగిన గంత, గంతకు తగిన బొంత.

2076. అంతం లేని చోటులేదు, ఆదిలేని ఆరంభం లేదు.

2077. అంతా అయిన వాళ్ళే కాని మంచినీళ్ళు పుట్టవు.

2078. అంతా తెలిసిన వాడులేడు. ఏమీ ఎరగని వాడు లేడు.

2079. అంతా మా వాళ్ళేకాని, అన్నానికి రమ్మన్న వారు లేరు.

2080. అంత్య నిష్ఠూరంకన్నా ఆది నిష్ఠూరం మేలు.

2081. అందం చందం లేని మగడు మంచం నిండా ఉన్నట్లు.

2082. అందం ఉంటే ఆయనా, అదృష్టం ఉండొద్దా!

2083. అందరూ శ్రీవైష్ణవులే, బుట్టెడు రొయ్యలు ఏమైనట్లు.

2084. అందితే జుట్టు, అందకుంటే కాళ్ళు.

2085. అండపోయిన అల్లీసాయిబు, పిలవబోయిన పీరుసాయిబు వత్తాలేరు.

2086. అంబలితాగేవాడికి మీసాలు ఎగబట్టే వాడొకడు.

2087. అంభంలో కుంభం ఆదివారంలో సోమవారం.

2088. అకటా వికటపు రాజుకు,అవివేకపు ప్రధాని, చాదస్తపు పరివారం.

2089. అక్కన్న మాదన్నలు అందలం ఎక్కితే, సాటికి నరనపు చెరువుగట్టు ఎక్కాడట.

2090. అగడ్తలో పడ్డ పిల్లికి అదే వైకుంఠమట!

2091. అగ్గి మీద గుగ్గిలం చల్లినట్లు!

2092. అగ్నికి వాయువు తోడైనట్లు.

2093. అచ్చమ్మ పెళ్ళిలో బుచ్చమ్మ శోభనం.

2094. అచ్చివచ్చే కాలానికి వడిచొచ్చే కొడుకు పుట్టాడట.

2095. అచ్చుపోసిన ఆబోతులాగా!

2096. అటుమంచి ఇటు వరుక్కు రమ్మన్నారు!

2097. అట్టు పెట్టినమ్మకు అట్టున్నర!

2098. అడిగితే చిరాకు, అడక్కపోతే వరాకు.

2099. అడుక్కుతినేవాడికి ఆలు అయ్యేకవ్వా భాగ్యవంతుడికి బానిస అయింది మేలు!

2100. అణిగి మణిగి ఆకులో పిందెలాగ.

2101. ఆలి రహస్యం బట్ట బయలు.

2102. అతుకుల బొంత, గతుకుల బాట!

2103. అత్తముండ కన్న ఉత్తముండ మేలు.

2104. అత్తలేని కోడలుత్తమురాలు, కోడలులేని అత్త గుణవంతురాలు!

2105. అదిగో పులి అంటే, ఇదిగో తోక అన్నట్లు.

2106. అదృష్టం చెప్పేరాదు, దురదృష్టం చెప్పే పోదు.

2107. అదృష్టవంతుణ్ణి చెడగొట్టేవాడు, దురదృష్టవంతుణ్ణి బాగువ

రిచే వారు లేరు!

2108.అనిత్యాని శరీరాని, అందరి సొమ్ము మనకేరాని!

2109.అనుమానం ప్రాణ సంకటం.

2110.అనుమానం ముందుపుట్టి ఆడది తర్వాత పుట్టిందట.

2111.అనుమానం మొగుడు ఆలిని వీపుకు కట్టుకుంటే పెళ్ళాం ముండ మొగుణ్ణి కొప్పులో పెట్టుకుందట.

2112.అనుములు తింటూ మినుములు పెట్టినట్లు.

2113.అనువుగాని చోట అధికుల మనరాదు.

2114.అనూరాధలో తడిస్తే ఆడది మొగవాడవుతాడట.

2115.అపశబ్ద భయం నాస్తి అప్పలాచార్య నన్నిధీ, అనాచార భయం నాస్తి తిష్ణమ్మాత్రస్య నన్నిధౌ.

2116.అప్పచేసి పప్ప కూడు.

2117.అప్పలున్న వాడి వెంట, చెప్పలున్న వాడి వెంట పోకూడదు.

2118.అప్పలేకపోతే ఉప్ప గంజైన మేలే.

2118.అప్పలేని మనిషి పిప్పిలేని పగడం ఉందునా.

2119.అబద్ధమాడితే అన్నంపుట్టదు, నిజం చెపితే నీళ్ళు పుట్టవు.

2120.అబద్ధమాడినా గోడ పెట్టినట్లుండాలి.

2121.అబద్దాలాడితే ఆడపిల్లలు పుడతారు.

2122.అభాగ్యుడికి ఆకలెక్కువ, నిర్భాగ్యుడికి నిద్ర ఎక్కువ.

2123.అమావాస్యకు అట్లు, పున్నానికి బూరెలు.

2124.అమ్మ గూటికి, అయ్య కాటికి.

2125.అమ్మాయి పుట్టిందంటే ఆయువు పగం మింగివట్లే.

2126.అయిందమ్మా పెళ్ళి అణిగేనమ్మా రంధి.

2127.అయితే ఆతుకూరు లేకపోతే పోలేపల్లి.

2128. అయిపోయిన పెళ్ళికి మేళమెందుకు.

2129. అయుష్షు గట్టిదైతే అడివిలో ఉన్నా, అయోధ్యలో ఉన్నా ఒకటే.

2130. అయ్యకు విద్యాలేదు, అమ్మకు గర్వంలేదు.

2131. అయ్యవార్లవారి నట్టిల్లు లాగా.

2132. అరచేతిలో వైకుంఠం చూపినట్లు.

2133. అరటిపండొలిచి చేతిలో పెట్టినట్లు.

2134. అరవ చెరుచు, పాము కరుచు.

2135. అరిష్టావికి అంగారకుడు, పాపానికి భైరవుడు.

2136. అర్ధరాత్రి వేళ మద్దెల దరువు.

2137. అల్పుడెపుడు పలుకు ఆడంబరము గాను.

2138. అల్లుడికి అత్తాశ, బావడికి మప్పాశ, గొడ్డుకు దూడాశ.

2139. అల్లుడికి బెట్టు, ఇల్లాలికి గుట్టు ఉండాలి.

2140. ఆ ఇంటికి దడీలేదు, ఈ ఇంటికి గడియలేదు.

2141. ఆ ఊరికి ఈ ఊరు ఎంత దూరమో. ఈ ఊరికి ఆఊరు అంతే దూరం.

2142. ఆటాపాటా మాఇంట మావటి భోజనం మీఇంట.

2143. ఆత్మస్తుతి, పరనింద, అర్థాపేక్ష లేవి వాడు మహానుభావుడే.

2144. ఆపదలు కాపలాలుండవు.

2145. ఆమడలు దూరమైతే అంతఃకరణాలు దూరమవుతాయా.

2146. ఆముదపు విత్తులు ఆణిముత్యాలవుతాయా.

2147. ఆముదాల బేరం, కామెర్ల రోగం నమ్మరాదు.

2148. ఆరంభ శూరుడికి ఆర్భాటమెక్కువ.

2149. ఆవాహన లేదు, విసర్జన లేదు.

2150.ఆవు తొలిచూలు, గేదె మలిచూలు.
2151.ఆవలిస్తే పేగులు లెక్క పెట్టినట్లు.
2152.ఆశ ఆలిమీద పడక చావ మీద.
2153.ఇంట గెలిచి రచ్చ గెలువు.
2154.ఇంటింట ఇటుక పాయ్యి మాఇంట మట్టి పాయ్యి.
2155.ఇంటిగుట్టు లంకకు చేటు.
2156.ఇంటిపేరు కస్తూరివారు, ఇంట్లో గబ్బిలాల కంపు.
2157.ఇంట్లో ఇల్లాలి పోరు, బయట బాకీల పోరు.
2158.ఇంత బతుకూ బతికి ఇంటి వెనకాల చచ్చినట్లు.
2159.ఇక్కడ మునిగి అక్కడ తేలేవాడు.
2160.ఇచ్చిన వాడు దాత, ఇవ్వని వాడు రోత.
2161.ఇరుగు ఇంగలం పొరుగు మంగలం.
2162.ఇట్టే కొమ్ము అంటె, బట్టె కొమ్ము అన్నట్లు.
2163.ఇష్టమైన వస్తువు ఇంగువతో సమానం.
2164.ఈదాడంటే కోదాడన్నట్లు.
2165.ఈనగాచి నక్కల పాలైనట్లు.
2166.ఉంటే ఊరు, పోతే పాడు.
2167.ఉచ్చగుంటలో చేపలు పట్టినట్లు.
2168.ఉద్యోగికి దూర భూమి లేదు.
2169.ఉన్న ఊరు కన్నతల్లి లాంటిది.
2170.ఉన్నది పోదు, లేనిది రాదు.
2171.ఊళ్ళో వియ్యం కయ్యముల పాలు.
2172.ఊరి ముందరి చేను కాకుల్ల పాలు.
2173.ఊసరక్షేత్రంలో దూసరి తీగ.

2174.ఊసరవెల్లిలా రంగులు మార్చేవాడు.
2175.ఎంత చెట్టుకు అంత గాలి.
2176.ఎంత వారైనా కాంత దాసులే.
2177.ఎడ్డిమంటే తెడ్డెమన్నట్లు.
2178.ఎద్దు పుండు కాకికి ముద్దా.
2179.ఎనుబోతు మీద వాన కురిసినట్లు.
2180.ఏ గాని ముండకు డబ్బున్నర క్షవరం.
2181.ఏ గూటి చిలక్కు ఆ గూటి పలుకు.
2182.ఏ చెట్టూ లేని చోట ఆముదపు చెట్టే మహావృక్షం.
2183.ఏ ఎండకా గొడుగు పట్టినట్లు.
2184.ఏ రాయి అయితేనేం పళ్ళూడగొట్టు కోవడానికి.
2185.ఏరుముందా, ఏకాదశి ముందా, ఏరువాక పున్నమి ముందా.
2186.ఐగలాగితే, డొంకంతా కదిలినట్లు.
2187.ఒళ్ళు వంగనమ్మ కాలిమెట్టెలకు కందిపోయిందట.
2188.కంచం పొత్తేగాని మంచం పొత్తు లేదు.
2189.ఈ కంటికి ఈ రెప్పలడ్డమా.
2190.కట్టిన ఇల్లు, పెట్టిన పాయ్యి.
2191.అది కడుపా, చెరువా.
2192.కడుపు కాలి ఏడుస్తుంటే మనోవర్తి ఏమిస్తావన్నదట.
2193.కడుపుచించు కుంటే కాళ్ళ మీద పడుతుంది.
2194.కడుపులో చల్ల కదల కుండా.
2195.కనుముకు కాకర, భోగికి పాట్లు.
2196.కనుమునాడు కాకైనా బయల్దేరదు.
2197.కాకులను కొట్టి గద్దలకు వేసినట్లు.

2198. కాదు కాదు అంటే నాది నాది అన్నాట్ట.
2199. కావుల జాతకాలు కరణాల కెరుక.
2200. కాలికి చుట్టుకున్న పాము కరవక మానదు.
2201. కాలు తొక్కిన వేళ, కంకణం కట్టిన వేళ మంచిది కావాలి.
2202. కింద పడ్డా పై చేయి నాదే అన్నట్లు.
2203. కుక్కలు చింపిన విస్తరిలాగా.
2204. కుందేటి కొమ్ము సాధించినట్లు.
2205. కుక్కతోక పట్టుకొని గోదావరి ఈదినట్లు.
2206. కులటి బిడ్డ కొడుకవుతాడా, మెరుపుతీగ దీపమవుతుందా.
2207. కులం తప్పిన వాడుబంతికి ముందు, కూరగాయల వాడు సంతకు ముందు.
2208. కృష్ణా స్నానానికి కొండు భోట్ల అడ్డా.
2209. గంగా స్నానం తుంగా పానం.
2210. గాలికి పుట్టి ధూళికి పెరిగినట్లు.
2211. గుట్టు చప్పుడు కాకుండా.
2212. గుడ్డెద్దు చేలో పడ్డట్లు.
2213. గుడ్డికన్నా మెల్ల మేలు.
2214. గుడ్డి కన్ను తెరిచినా ఒకటే మూసినా ఒకటే.
2215. కలగూర గంప.
2216. గోడమీది పిల్లి వాటం.
2217. గుండెల మీద కుంపటి.
2218. గోప్రదక్షిణా భూ ప్రదక్షిణ మంత ఫలమిచ్చినట్లు.
2219. గోముఖ వ్యాఘ్రం.
2220. ఘటాలెన్నైనా గగన మొకటే.

2221. ఘోటక బ్రహ్మచారి.

2222. చచ్చే కాలానికి సత్యభామ వేషమేసినట్లు.

2223. చిన్ని నా పొట్టకు శ్రీరామరక్ష.

2224. చిలుము వదిలితే గాని చిద్ర మొదలదు.

2225. చీకట్లో చిందులాట.

2226. చీమలు పెట్టిన పుట్టలు పాముల కిరవైనయట్లు.

2227. చెడ్డావడ్డా చేబ్రోలే (శ్రీకాకుళమే) గతి.

2228. చెప్పడం సులభం చేయడం కష్టం.

2229. చెప్పతో కొట్టి శఠగోపం పెట్టినట్లు.

2230. చెప్పలోని రాయి, చెవిలోని దోరీగ, ఇంటిలోని పోరు ఇంతింత కాదయా.

2231. చెరవకురా చెడేవు.

2232. చేటు భారతం.

2233. చేటు కాలానికి చెడ్డ బుద్దులు.

2234. చేసిన పాపం చెపితే పోతుంది.

2235. చేసుకున్న వారికి చేముకున్నంత మహాదేవ.

2236. చొప్పదంటు ప్రశ్నలు.

2237. తంగేటి జున్ను.

2238. తంగేడు పూసినట్లు.

2239. తలప్రాణం తోక కొచ్చినట్లు.

2240. తల్లికి బొల్లి ఉంటే పిల్లకు చుక్కైవా ఉంటుంది.

2241. కుక్కమూతి పిందెలు.

2242. తల్లిదైవం, తండ్రి ధనం.

2243. తాను తవ్వుకున్న గోతిలో తానేపడ్డట్లు.

2244.తానొకటి తలిస్తే దైవమొకటి తలచినట్లు.
2245.తాత బొచ్చె తరతరాలు.
2246.తిమ్మన్న బంతికి రమ్మన్నారు కాబోలు.
2247.తిమ్మిని బమ్మిని, బమ్మిని తిమ్మిని చేసినట్లు.
2248.తుమ్మితే ఊడిపోయే ముక్కు.
2249.తురక మరక తిరగేసి నరక.
2250.దీరకాయ పీచు.
2251.దారిన పోయే దానయ్య.
2252.దినదిన గండం నూరేళ్ళాయుష్షు.
2253.దొంగ చేతికి తాళాలిచ్చినట్లు.
2254.దొంగలు దొంగలు కలిసి ఊళ్ళు పంచుకున్నట్లు.
2255.ధర్మానికి పోతే కర్మం చుట్టుకున్నదట.
2256.నట్టేట ముంచినట్లు.
2257.నోట్లో చక్కెర, కడుపులో కత్తెర.
2258.నోట్లో వేలు పెడితే కొరక నేరదు.
2259.పాండవుల వారి సంపాదన దుర్యోధనుల వారి పిండాకూళ్ళకు నరి.
2260.పాచివళ్ళ దానరికి కూటిమీదే లోకువ.
2261.పాపి చిరాయువు, పుణ్యే గతాయువు.
2262.పీనుగ మీద పిండాకూడన్నట్లు.
2263.పుండు మీద కారం చల్లినట్లు.
2264.పూరి గుడిసెకు చాందిని మంచం కావాలా.
2265.పూలవానన నారకు పట్టినట్లు.
2266.గూటిలోని రామచిలుక.

2267. పేరు పెద్ద ఊరు దిబ్బ.
2268. పేరులేని వ్యాధికి, పెన్నేరుగడ్డ మందు.
2269. బుధవారం నాడు పులికూడా బయల్దేరదు.
2270. బెండ్లు మునిగి గుండ్లు తేలినట్లు.
2271. బ్రహ్మచారి శతమర్కటః.
2272. బ్రహ్మకైనా పుట్టు రిమ్మ తెగులు.
2273. భోజనానికి వచ్చి గొయ్యి త్రవ్వినట్లు.
2274. భోజనానికి వద్దంటే పట్టుచీర కట్టుకొస్తానన్నట్లు.
2275. మంగలంలోని పేలాలలాగా.
2276. మనిషి కాటుకు మందులేదు.
2277. మనోవ్యాధికి మందులేదు.
2278. మాచకమ్మకు ముత్యాల సరమేల.
2279. కడివెడంత గుమ్మడి కాయ కత్తిపీటకు లోకువ.
2280. మిడతం భొట్లు పోన్యంలాగా.
2281. మిన్ను విరిగి మీద పడ్డట్లు.
2282. మీకు మాట, మాకు మూట.
2283. మీన మేషాలు లెక్క పెట్టినట్లు.
2284. ముండమొయ్యవచ్చుగాని నిందమొయ్యరాదు.
2285. ముందరి కాళ్ళకు బంధాలు.
2286. బాదరబందిరి.
2287. ముక్కేదిరా అంటే తలతిప్పి చూపించాడట.
2288. ములక్కాయకు ముళ్ళెన్ని అంటే కాకరకాయకు కళ్ళెన్ని అన్నట్లు.
2289. ముష్టిలో ముష్టి ధర్మ ముష్టి.

2290. [illegible] పెళ్ళాం.

2291. బ్రహ్మచారి ముదిరినా పొయ్యిగాడు ముదిరినా పనికి రాడు.

2292. మెత్తని వాళ్లే మాస్తే మొత్త బుద్ధి ఉండదట.

2293. మెచ్చి మేక తోలు కప్పినట్లు.

2294. మొలబంటి దుఃఖంలో మోకాలి బంటి సంతోషం.

2295. యుగ యుగాల నాటి యుదిష్ఠిరుడిలాగా.

2296. రాళ్ళన్నీ ఒకచోట రత్నాలన్నీ ఒకచోట.

2297. రాత ముడిచినా చావులేదు.

2298. రామా వచ్చే, పోయే పోయే రాగులు విసరి సంకటి చేయి మన్నాట్ట.

2299. రెడ్డున్న ఊళ్ళో, రేచులున్న కొండలో ఏమీ భ్రమపడు.

2300. రెవ్వలార్చేవారు కొంపలార్పుతారు. కళ్ళార్చే అమ్మ ఇల్లార్పుతుంది.

2301. రేపుమాపు తురకేపాకు.

2302. రాయి గుద్దనేల, చెయ్యి నొవ్వనేల.

2303. రాళ్ళు తీ రాళ్ళు అరిగించుకుంటూడు.

2304. రెక్కాడితే గాని డొక్కాడదు.

2305. లాకేత్వము, దాకు కొమ్ము ఇవ్వని వాడు.

2306. లోభికి ఖర్చెక్కువ.

2307. రాజు వలచిన రంభ, రాజు విడిచిన తుంబ.

2308. రాతి బొమ్మకు చక్కని గింతలు పెట్టినట్లు.

2309. రుచి మరిగిన పిల్లి ఉట్టిమీద కెక్కినట్లు.

2310. రొట్టె విరిగి నేతిలో పడ్డట్లు.

2311. వంకాయ దొంగిలించిన వాడు ఔంకాయదాకా రాడా.

2312. వనం విడిచిన శక్తి, జనం విడిచిన మనిషి.

2313. వాళ్ళు పిల్ల నివ్వనన్నారు, నేను చేసుకోనన్నాను.

2314. వీరభోగ వసంత రాయలు.

2315. వెంట రావద్దంటే ఎత్తుకోమని ఏడ్చాడట.

2316. వెర్రి వెయ్యకు తొర్రి వెయ్య తోడు.

2317. వెలమలున్న ఊరు కొంగలున్న మట్టి ఒకటే.

2318. శాస్త్రానికి అంటులేదు. యజ్ఞానికి ఎంగిలి లేదు.

2319. బంగారమంటి కోమటి సంగీతము మరిగి బేరసారము [illegible] గెన్.

2320. సిగ్గుబోయేవేళ చీరలబ్బినట్లు.

2321. నూరన్న చిన్నవాడు, పేరన్న పెద్దవాడు, అయ్యకెత్తరా కోళ్ళగంప.

2322. సోమారికి సోకులెక్కువ.

2323. హీనస్వరం వెల్యాం ఇంటికే చేటు.

2324. క్షణం చిత్తం క్షణం మాయ అన్నట్లు.

2325. క్షేమంగా పోయి లాభంగా రమ్మన్నట్లు.

2326. అత్త బుద్ధి కోడలు బుద్ధి ఒకటవుతాయా?

2327. అత్త అవున్నది లేదు కోడలు కాదన్నాదీ లేదు!

2328. అత్తను అమ్ముకోమన్నారు కోడల్ని కొనుక్కోమన్నారు

2329. అత్తా అత్తా ఎప్పుడు నిద్రపోతావంటే నిన్ను చూసిపోతా అందట

2330. అత్తను ఏడిపించిన కోడలు అత్త అయితే బలేగుందట

2331. అత్త చచ్చిందని అత్త చీరకట్టుకుంటే చచ్చినాక దయ్యమయిపట్టిందట.

2332. అన్నీ తెలిసిన అత్త అమావాస్యనాడు చచ్చిందట.

2333. అత్త ఆడమంది కోడలు కుంటమంది.
2334. అత్తతనంలో మంచి తనం ఆడంగిలో మగతనం వుంటాయా?
2335. అత్తా అత్తా రోకలి ఎత్తమంటే అమావాసరానీమందట
2336. అత్తకి అల్లతద్ది సరదా! కోడలికి కోటప్పకొండ సరదా
2337. అడవిలో వెన్నెల - సముద్రంలో వాన ఒకటే
2338. అమ్ముకో అమ్ముకో అంటే కొనుక్కో కొనుక్కో అన్నట్టు
2339. అడుసులో పాంన ఆడింది. అడవిలో అమ్మపాడింది ఒకటే!
2340. అండలుంటే కొండలు దాటచ్చు.
2341. ఆడండి ఆడండి అంటే పాడండి పాడండి అన్నారట.
2342. అందని ద్రాక్షలు పుల్లనన్నట్లు
2343. అంబలి దాగే వాడికి మీసాలెగరేసినట్లు
2344. అనలే కోతి అద్దం చూపిస్తే వూరుకుంటుందా?
2345. ఆలస్యం చేస్తే అమృతం విషమవుతుందట?
2346. అనువయిన భూమి అరచేయంత చాలు
2347. ఆడలేని అమ్మాయిలు మద్దెల ఓటిదన్నారట
2348. ఆడదయిపుట్టేకంటే అడవిలోమానయి పుట్టటం మేలు
2349. ఆస్తిపంపకంతో చావులు, అయ్య చావుతో విందులు
2350. అప్పిగా చెప్పలెక్కడరా అంటే ఆకాశాన కనపడలేదన్నాట్ట
2351. ఆకాశవీధిలో కొంగలు, అంగడి వీధిలో దొంగలు
2352. అగ్గిని మండించవచ్చు గాని మూర్ఖుణ్ణి మార్చలేమట!
2353. అడవిలో చెట్టుకాయ ఊరిలో ఉప్పరాయి కలిస్తే ఊరగాయ
2354. అత్త వగలగొడితే పాత కుండ కోడలు వగలగొడితే కొత్త కుండ
2355. అత్తదానం స్వర్గానికి కోడలి దానం నరకానికి

2356. అత్తను చూసి దాచుకోవడం, పిల్లని చూసి పారేసుకోవడం.

2357. అప్ప ఆరాటమే గాని బావ బతికే లక్షణం కనపడలేదట.

2358. అన్నీ తెలిసినవాడు అమావాస్య నాడుచస్తే, ఏమీ తెలియని వాడు ఏకాశి నాడు చచ్చాట్ట

2359. ఆడదాని అబద్ధం గోడ కట్టినట్టు వుండట

2360. అమావాస్య నాడు అట్టు పెట్టాను పున్నమి నాడు పూర్ణాలు పెట్టాను. నాగులచవితికి వాకేం పెడతవన్నట్లు

2361. అరచేతిలో వైకుంఠం కలత నిద్రలో కైలాసం

2362. అత్తగారి ఆరళ్ళు కోడలి గారి వేవిళ్ళు.

2363. అంట్లుతోమవే అంకాక్షి అంటే అత్తరు రానుకోనీవే కుంకాక్షి అందట.

2364. అత్తా అత్తా అన్నం పెట్టత్తా అంటే మన్నంపెడతావే అందట.

2365. అరువు బేరంవాడు ఆత్మీయులు వసూలువాడు బూతులు

2366. అక్కరకు రాని చుట్టము అక్కరలేదు. మొక్కితే వరమీని దేవుడ క్కరలేదు.

2367. ఆరు దుక్కుల వర్షం కురిస్తే ఆరువేల కవ్వలు అరుస్తాయట

2368. అంచుల అందాలు చూసి అందరూ మోసాల పాలయినట్టు

2369. అన్నదమ్ముల కలహం - బావ మరుదుల నరసం

2370. ఆకు కందక పోకకు పొందక ఏమవుతుంది?

2371. అడ్డం తప్పుకో అంటే గడ్డం పట్టుకో అన్నట్టు

2372. అమ్మా తల్లి అంటే అప్పాలన్నీతినే సిందట

2373. అరికాలి ముల్లు అరచేతి వుండు

2374. అరవబోకే చెల్లీ అంటే కరవబోకే అక్కా అన్నదట

2375. ఆరుద్రలో వర్షం అమృతంతో సమానం

2376. అరుంధతి కనపడలేదంటే ఆరువేలప్ప కనిపించిందా అన్నట్టు

2377. అబ్బడి వెత్తిన సుబ్బడు కొడితే సుబ్బడి వెత్తి సూరీడు కొట్టాడట

2378. ఆ వూరివారు ఈ వూరికి రారంటే ఈ వూరివారు ఆ వూరు పోరన్నారట.

2379. ఆ ఇంటి కాకి ఈ ఇంటి మీద వాలదు ఈ ఇంటి కాకి ఆ ఇంటి మీద వాలదు

2380. అలిగిన కోడలు, సోలిన అత్త గుట్టుగా వుంటారు.

2381. అరటాకు మీద ముల్లు పడ్డ, ముల్లు మీద అరటాకు పడ్డ అరటాక్కే నష్టం.

2382. ఆలి నోట్లో ఆముదం మొగుడి నోట్లో మినపగింజ

2383. ఆకాశాన వరద గూడు, అత్త గారింట్లో వానగోడు.

2384. అత్తా అత్తా కొడుకును కంటానంటే, వద్దంటానా అందట

2385. ఇల్లు గాలుతున్నది అంటే చుట్టముక్కలు కాల్చు కుంటూ వున్నట్టు

2386. ఇంటి వేరు ఇంగువ వీధి వేరు గింగువ

2387. ఇంటి దీపం గదా అని ముద్దాడితే కాలకుండా వుంటుందా!

2388. ఇచ్చింది పోయింది అసలు రాదు.

2389. ఇనుకలో తైలం వుండదు -, బంకలో బంగారం వుండదు.

2390. ఇల్లరికం వద్దు కొడకా అంటే సన్నాసంవుంటా అన్నట్టు

2391. ఇల్లలికితే పండకవుతుందా? తోరణం కడితే పెళ్ళవుతుందా?

2392. ఇస్తానన్న వాణ్ణి వస్తానన్న దాన్ని నమ్మరాదు.

2393. ఇంట్లో పాయ్యి. చావిట్లో నుయ్యి

2394. ఇల్లు చూస్తే తెలుస్తుంది ఇల్లాలి అందం.

2395. ఇచ్చిన దాతకు ఒక్క దణ్ణం నిలిచిన పీతకు వేయి దణ్ణాలు

2396. ఇనక తక్కెడే ఈ రక్కా అంటే పేడతక్కెడ పేరక్క అందిట

2397. ఇంటిలో పోరు వీధిలో జోరు.

2398. ఇంటిలో ఈరక్క పెరటిలో పేరక్క

2399. ఇంటదానికి ఇత్తడి గొలుసు, బజారుదానికి బంగారు గొలుసు

2400. ఇష్టమయితె ఈవరాలు కష్టమయితే కంపరాలు

2401. ఇదేంటి రా తాడెక్కావంటే ఇదిగిదిగో దూడమేత అన్నాట్ట.

2402. ఈశ్వర ఈశ్వరా ఎన్నాళ్ళు అంటే పూజారిని చూళ్ళేదా అన్నాట్ట

2403. ఇంట్లో పిల్లలు, మంచంలో నల్లులు

2404. ఈదిలో ఈరంగం పేటలో పేరంటం.

2405. ఆనుకోలా ఆనుకోలా అంటే పరుగుతీ నావెంటరా అందిట.

2406. కక్కిన కూటికి ఆశపడేరకం

2407. కొట్టె వంకర పాయ్యి, కుట్రబుద్ధి కాష్టం తీరుస్తాయి.

2408. కాలితే మచ్చపడుతుంది. కాచితే మెత్తపడుతుంది

2409. కర్ర ఎవడిదో బర్రె వాడిది

2410. కలిగిన వారి పిల్లకు కాలి చెప్పు అరువా?

2411. కలతల మారి కొంప, జగడాల మారి వూరు

2412. కన్నతల్లి కాదన్నా, కట్టుకున్నది కాదన్నా బ్రతుకే వ్యర్థం.

2413. కల్పవృక్షం పెరట్లో, పాదు వాకిట్లో

2414. కత్తికి ఎదురు లేదు. మాటకు తిరుగులేదు.

2415. కదురాడిన్నాళ్ళు కరువుల్లేవు

2416. కదురుకు ఆరాటం వుటితే ఏరాటానా నిలవదు.

2417. కలిగిన నాటి చుట్టాలు, కావాలన్నప్పుడు కనపడరు

2418. సరిపి వచ్చిన సన్నీ వయసొచ్చిన పిల్లా
2419. కష్టసుఖాలు కావడి కుండలవంటివి
2420. కన్నతల్లి అంటే కడుపుచూచేది, కొంటె పిల్ల అంటే కన్ను కొట్టేది
2421. కన్న తల్లికి కంటతడి, చవతితల్లికి కన్నుకుట్టు
2422. కాకి కూసేవి కారుకూతలు, కోకిల కూసేవి కవితలు
2423. కాకి తన్నిందంటే కీడు మూడినట్టు
2424. కాకి తన్నిందంటే వేగు కదులుతుంది.
2425. కాకి చావు కనకమ్మ చావు
2426. కారం రాస్తే మంట, వెన్న రాస్తే తంట,
2427. కలో గంజో దొరికిందే అదృష్టం
2428. కలలో పరమాన్నం ఇలలో గంజినీళ్ళు
2429. కలలో కనిపించింది కోట, ఇలలో దొరికింది గొయ్య
2430. కల నిజమవుతుందా? కాకి కోకిలవుతుందా!
2431. కాకి గూట్లోకోకిల పిల్ల రెక్కలు రాగానే ఎగిరిపోతుంది.
2432. కాకుల్లో జెముడు కాకి-కూతల్లో కోకిల కూత గొప్ప
2433. కాకులు నూరు కూసిన ఒక కోకిల కూత
2434. కన్నంలో దొరికిన దొంగ గతి
2435. కన్నం వేసిన దొంగకు తేలు కుట్టినట్టు
2436. కురిస్తే వానై కురవాల, వేస్తే పైరు వేయాల
2437. కుమ్మరికి కుండల కొదమన్నట్లు
2438. కమ్మరి ఇంట్లో బొగ్గులు దొరకనట్టు
2439. కంసాలి పెంచిన గుర్రం చక్క వెళ్ళుతిన్నదట
2440. కాంతాన్ని కనకాన్ని కోరనిదెవరు.

2441. కలిమి వస్తే బలం వస్తుంది. కలిమి పోతే బలం పోతుంది.
2442. కన్నాన బోయి కన్నాన వచ్చేరకం
2443. కాకి చస్తే కాకులు ఎన్నో ఏడుస్తాయి. కానివాడు చస్తే ఏడ్చేవాడుండడు
2444. కులం లేని వాడికి, గుణం లేని వాడికి పిలిచి పిల్లనిస్తారా
2445. కూటికిలోకువయితే, కులానికి లోకువా
2446. కులం కట్టు కలం పట్టు
2447. కరువులో అధిక మాసం లేమిలో అధిక సంతానం
2448. కాదంటే క్రా బుర్రా నాకు పారేయండి.
2449. కవ్వె తనం పోయినా, అన్న మాట పోయినా బ్రతుకే భారం
2450. కన్నె సిగ్గు కవడం కోసం
2451. కాకిలా తిరిగాడు, హంసలా ఈదాడు
2452. కాకులలెక్క కరణాల లెక్క
2453. కల ఫలించిందంటే అదృష్టం మనదే
2454. కలుపు తీయక పోతే పైరుకు చేటు
2455. కష్టే ఫలి అన్నారు పెద్దలు
2456. కాకి తెలుపు, తో లు తెలుపు ఎక్కడన్నా వుందా?
2457. కార్యం గదిలో పెళ్ళికొడుకు అలకట!
2458. కాలి దూరం వేరు కంటి దూరం వేరు
2459. కాలిలో ముల్లు, చెవిలో దోరిగ
2460. కాలికి ఆనె, చెంబుకు చిల్లి,
2461. కంటికి కలక, నంటికి పోటు
2462. కౌగిలించుకుంటే ప్రియురాలు, కసిరి కొడితే క్రిరాలు
2463. కాలికి చుట్టుకున్న పాము కరిచి తీరుతుంది.

2464. కాడు రమ్మంటుంది. ఊరు పొమ్మంటుంది.
2465. కాలు కాలిన పిల్లి, నోరు గాలిన కుక్క
2466. కాలు, చెయ్యి తిన్నగా వున్నంత కాలం మహారాజే
2467. కాలు జారిన పిల్ల బతుకు, నోరు జారిన పెద్ద బతుకు వ్యర్థం
2468. కర్మ తప్పించటం బ్రహ్మతరం కూడా కాదు.
2469. కమ్మలు నవ్వేవాడుపైన తాళ్ళుపొడిచే వాడు కింద
2470. కల్లు తాగిన కోతిలాగా
2471. కోతికి కొబ్బరి కాయ దొరికినట్టు
2472. కాశీలో కొబ్బరికాయ కాని అన్నట్టు
2473. కాగితంతో పులి, ఏకుల్తో ఏనుగు,
2474. కాశీకి పోయినా శనీశ్వరం వదల్లేదట
2475. కొంప కాలుతోందిరా అంటే నీళ్ళు కాచుకుందాం అన్నాట్ట
2476. కీలు ఎరిగి వాత పెడితే వైద్యం,
2477. కోడల్ని కొట్టినవాడు అత్తని కొట్టలేడా?
2478. కులికేది కోడలు, అరిచేది అత్త
2479. కో అంటే కోటి మంది.
2480. కాకమ్మది కాకే బలగం, కోటయ్యది కోతి బలగం
2481. కోతి కోతి నీ పిల్లలెందరు అంటే ఆకాశంలో చుక్కలన్నీ నావిల్లలే అందట
2482. కాని కాలంలో కానీ డబ్బు అప్పు పుట్టదు
2483. కార్తెలు మోసం చేస్తే కరువులు వస్తాయి.
2484. కరణం మోసం చేస్తే కొంపలు కూల్తాయి.
2485. కూచమ్మ కూడ బెట్టింది. మూచమ్మ మాయం చేసింది
2486. కుక్క ముట్టె చల్లన, కోతి ముట్టె వెచ్చన

2487. కుక్క తోక పట్టి ఎదురీద మన్నట్టు
2488. కుక్క సింహం కాదు, కుందేలు తోడేలు గాదు
2489. కుక్క పని గాడిద చేస్తే నడ్డి విరిగిందట
2490. కుక్కబుద్ధి దాలిగుంటకు తెలుసు
2491. కుక్క మాసం తినే రకం
2492. కుక్కని కొడితే బుద్ధొస్తుంది. కూలిని కొడితే బుద్ధొస్తుందా
2493. కుక్క దాలిగుంట సామెత
2494. కులం కులం అని కూడు పొగొట్టు కుంటే కులం పిలిచి కూడు పెట్టలేదట.
2495. కూడిందమ్మ గుణం, కుదిరిందమ్మా వెళ్ళి
2496. కోడలికి కొడుకు ముద్దు, అత్తకి అల్లుడు ముద్దు
2497. కుమ్మరి, కంసాలి పాలికి వేసిన పాలం పంటలాగా
2498. కోటి దండాలు పెట్టొచ్చు కోరిక తీరితే
2499. కోటి మొక్కినా మొగుడి బుద్ధి మారలేదట
2500. కుక్కనడిగితే కుంకుమ పెడుతుందా?
2501. కొడుకు మిన్న కోడలు నన్న
2502. కొడుకుల్నికంటానత్తమ్మా అంటే వద్దంటావా కోడలమ్మా అందట
2503. కడుపునింపిన వాడు కొడుకు, కడతేర్చిన వాడు కుంక
2504. కుక్క తెచ్చేవన్నీ బొమికలే.
2505. కుక్కల నక్కల పెళ్ళికి కుందేలు మంత్రాలు చదివిందట
2506. కుంకాక్షి పెళ్ళికి ఏంకాక్షి ఆశీస్సులు
2507. కుందనపు బొమ్మరూపు, కాలభైరవుడుబుద్ధి.
2508. కులం గుణంలేని రంభకన్నా కులం వున్న కోతిమేలు.

2509. కుంటుకట్టమీద కుర్చీవేస్తే కూచొని లేచేసరికి కట్ట మింగింది.

2510. కులం తక్కువని కూడెట్టనన్నారట.

2511. కుక్క బదులుగా గాడిద మొరిగిందట.

2512. కోటికి పడగెత్తిన భోగం కొరివి కాలిన రోగం సమానం.

2513. కొండ వెనక అరుపు లేంటి అంటే కోమట్ల రహస్యము అన్నాట్ట.

2514. కొండ కదలదు, కోనసీరు నిలవదు.

2515. కొంప ఏకుతావు రాసుపుత్రా అంటే సందేహమెందుకు నాన్న. అన్నాట్ట.

2516. కొంప తగలడుతున్నది తమ్ముడూ అంటే చలికాచుకుందాం అన్నాట్ట.

2517. కూతురు మీద ప్రేమ కోడలి మీద ఉంటుందా?

2518. కొత్త ఆవకాయ మోజు, కొత్త పెళ్ళాం మోజు.

2519. కొత్త శ్రీమంతుణ్ణోయి బంగారు కత్తితో బరుకు అన్నాట్ట.

2520. కొత్త ఒక వింత పాత ఒక రోత.

2521. కొప్ప వుంటేనేగా పూలు పెట్టుకునేది.

2522. కొప్పలేని సతికి పిలకలేని పంతులు

2523. కోతిపుండు బ్రహ్మరాక్షసి, నాలిముచ్చు పుండు రంపరాక్షసి.

2524. కోర్టుకెక్కి ఓడినవాడు కోర్టులో ఏడిస్తే, గెలిచినవాడు ఇంటికొచ్చి ఏడ్చాట్టా.

2525. గంజిలోకి వుప్పలేదు మావా అంటే పాలల్లోకి పంచదార తెమ్మన్నాట్ట.

2526. గచ్చపాదలాగా గలగలలాడే రకం

2527. గాడితప్పిన బండి వూబిలో దిగిందట.

2528. గాడిదకు గడ్డి ఆవుకు కుడితి.

2529. గాడిద గుడ్డు వెడుతుందా? గద్ద పిల్లని కంటుందా?

2530. గాలిని మూట కట్టవచ్చుగాని గయ్యాళి నోరు కట్టలేము.

2531. గాలిలో మాటరాశాడు నీటిలో మూటకట్టాడు.

2532. గతిలేని వాడికి మతిలేని వెళ్ళాం.

2533. గాడిద సంగీతం ఒంటె అందం.

2534. గుడిని మింగేవాడు, గుడిని, గోపురాన్ని, ధ్వజస్తంభాన్ని మింగేవాడికి తక్కువ.

2535. గుడిలో దేవుడికన్నా గుడి పూజారి ముఖ్యం.

2536. గువ్వ గూడెక్కితే రాజు మేడెక్కెడంట

2537. గొర్రెల గోత్రాలు గొల్లల గోత్రాలు, తోడేళ్లు చూస్తాయి.

2538. గోవులేవిరా గోవన్న అంటే గోదారిలో ఉన్నాయి పావన్నా

2539. గోరీ దగ్గర పెళ్ళి, గోడ పక్క గర్భాదానం.

2540. గోడపెట్టు చెంపపెట్టు.

2541. చంక నెత్తుకుంటే ముద్దు, నెత్తినెత్తుకుంటే నడమంత్రం.

2542. చచ్చినాడి అందం బతికినోడి బంధం.

2543. చస్తే ఒక ఏడుపు బతికితే బతుకంతా ఏడుపు.

2544. చచ్చినవాడికి పిండివంటలు, బతికినవాడికి బండెడు అప్పులు.

2545. చచ్చేటప్పుడు నారాయణా అనమంటే సీసా అన్నట్ట.

2546. చక్కనమ్మ చిక్కినా చక్కనయ్య సొక్కిన అందం చందం.

2547. చచ్చినవాడి కళ్ళు చారెడేసి అవ్వారట.

2548. చదువు కంటె తెలివి - చాకిరేవుకు భూనకి తెలుసు

2549. చామీద జరిగింది వరసం, పట్టెమంచంమీద జరిగింది ప్రణయం.

2550. చావ సరసంతో సాతాని దంపతులు తెల్లార్చి వున్నట్లు.

2551. చిన్న ఇంట్లో పెద్ద కాపురం.
2552. చిన్నత్త చిన్న పిశాచి పెద్దత్త పెద్ద పిశాచి.
2553. చిల్లర కొట్టు శ్రీమహాలక్ష్మి అన్నట్ట.
2554. చింతచెట్టుకు చిగురొచ్చింది. చిన్నదానికి పొగరొచ్చింది.
2555. చిత్తడి నేల చినుకులు. చిన్నదాని చిందులు.
2556. చిదంబర రహస్యం ఎవరికి తెలుస్తుంది?
2557. చిలక చిలకా పేరు చెప్పు అంటే క్ష క్ష అందంట.
2558. చిలకల కొలిక్కి సిగ్గులేదు, చిరైత్తిందానికి ఎగ్గులేదు.
2559. చీకటి రహస్యం, వెన్నెల్లో బయట పడింది.
2560. చుట్టంగదాని చూడబోతే దయ్యమై పట్టుకుందట.
2561. చెప్పతో రాస్తే గాని ధనియాలు జాతి మొలవ ము.
2562. చెప్పేవానికి సిగ్గులేదు, వినేవాడికి ఎగ్గులేదు.
2563. చెరుకు తీపి వెన్ను ఎండితే పోతుంది.
2564. చెరుకు పిప్పికి చీమలు మూగినట్లు.
2565. చూసి మురుసుకుంది. చెప్పి ఏడ్చుకుంది.
2566. చెప్పడు మాటలు చేటు చక్కని మాటలు మాటు.
2567. చెరువు మీద అలిగితే ఎవరికి నష్టం?
2568. చెవిలో జోరిగా, కాలిలో ముల్లు.
2569. చిత్తలో తొలకరైతే తట్ట తగలెయ్యాలి
2570. చెట్టును బట్టి కాయ - చేమను బట్టి పంట.
2571. చెట్టు క్రింద కులం కూటి దగ్గర బలం
2572. చేతులో వనివుంటే కడుపులో బువ్వుంటుంది.
2573. చేతులో వనివున్న వోటిలో నాలుకుండాలా.
2574. చెయ్యి తిరగ చేసేవా చాటనిండా పెట్టరు.

2575. చాకిరేవుకి వెనకపడింది. బంతి కూటికి ఏడిసింది.
2576. జియో జియో అంటే కుయ్యో కుయ్యో అందట.
2577. జగమెరిగిన బ్రాహ్మణుడికి జంధ్యమేల అన్నాట్ట.
2578. జనని పాలు త్రాగి ధరణి నీళ్లు త్రాగి ధన్యుడవాలి
2579. జాతి బుద్ధి జాతిది - కులం బుద్ధి కులానిది
2580. జుట్టుంటే ఏకొప్పయినా వెట్టుకోవచ్చు.
2581. జొన్నగింజ ఊచబియ్యం, వరిగింజ అటుకు బియ్యం
2582. జిల్లేళ్ల సీమలో మల్లేతోట అందమట.
2583. జీడి తింటే జివ్వుమంది గారె తింటే గావుమంది.
2584. జిల్లేడు చెట్టుకు మామిడి కాయాలా?
2585. జంగమాయన తాళం దాసరాయన సంగీతం
2586. జోలె భుజాన వుంటే జగమంతా తిరగవచ్చు.
2587. జానెడు పొట్టకోసం జన్మంత ఆరాటం.
2588. టంగుటూరి మిరియాలు తోకమిరియాలు.
2589. టంగుటంగు మంటుంది కుండ కంగుకంగు మంటుది చిందె
2590. టక్కరి బావకు జిత్తులమరదలి సైగ.
2591. టక్కరి మరదలకు జిత్తులబావ సైగ.
2592. డబ్బు వుంటే ఏడబ్బా వాయించినా ఫరవాలేదు.
2593. డబ్బు లేదంటే తొరగా పొమ్మన్నాట్ట.
2594. డబ్బుగలవాడిది బంగారు వుంగరం డబ్బు లేదంటే ఇత్తడి వుంగరం.
2595. డబ్బులేనివాడి బడాయి చేతగాని బడాయి.
2596. డబ్బుంటే ఢిల్లీ భోగాలు డబ్బు లేకపోతే ఎలమడాలు.
2597. డబ్బును చూసి భయంగాని, బుద్ధిచూసిగాదు.

2598. తన్నులాటలూ వద్దు - గుద్దులాటలూ వద్దు.
2599. తలగుడ్డకు తక్కువ గోచిపాతకు ఎక్కువ.
2600. తనతో వచ్చింది తనియాలు, రానన్నది వెల [illegible]
2601. తుక్కు తుక్కుగా కోస్తే తట్టకెత్తేస్తా అన్నది.
2602. తనువు చేసింది - మనసు చేసింది ముంచిదే అయింది.
2603. తనువిచ్చింది , మనసిచ్చింది - ఇంకేముంది ఇవ్వటానికి.
2604. దానిమ్మ చెట్టుకు మడిగుడ్డ కాపాలా?
2605. దారినపోయో ధర్మయ్య ధర్మం చెడ్డువు రావయ్య.
2606 దారి తెలియని వాడు బాటసారి కాడు.
2607. దాసిదాని కొడుకు అప్పడు - దానకర్ణుడు యిప్పడు
2608. నయానభయాన చెప్పాలిగాని నాలుకకోస్తే ఎలా?
2609. నడమంతరపు సిరిగాడు సింహాలబండి అడిగాట్ట.
2610. నల్లరాయిమీద బొగ్గుగీత - తెల్లరాయిమీద సున్నపుగీత.
2611. నంగనాచి నవ్వు నాలుగండాల చేటు.
2612. నా మొగుడు గిల్లింది నాబుగ్గ - నీ మొగుడు గిల్లింది నీ బుగ్గ
2613. నివ్వకు చెదలువట్టింది - నల్లికి తేలు కుట్టింది.
2614. నీళ్ళు పల్లం చూపుతాయి - కన్నీళ్ళు బాధ చూపుతాయి
2615. నీతిలేనిది కోతి, నీతి గలది నాతి
2616. నిజం చెప్పరావమ్మా అంటే కూనకు పిల్లపుట్టింది అన్నట్టు.
2617. నిజం దాచుకోవచ్చు గాని నివ్వ దాచుకోలేము.
2618. నివ్వల్లో వుప్పేసినట్లుంది వా వని
2619. నీళ్ళు ఎవరు పోసినా అవి పల్లంలోకి పోతాయి
2620. నిజం నివ్వలాంటిది - నీరు తల్లిలాంటిది.

2621. నీరులేని వూరు, దేవుడు లేని వూరు వున్నా ఒకటే లేకున్నా ఒకటే!

2622. నవ్వే నోటిలో ముత్యాలు, ఏడ్చేనోటిలో బొగ్గులు.

2623. నెలబాలునికో నూలుపోగు, పూర్ణచంద్రునికి నమస్కారం.

2624. నోట్లో పిప్పినన్ను - కంట్లో పుసి కండ

2625. నీ ఇల్లు నాయింటి కెంత దూరమో - నా యిల్లు నీ ఇంటికి అంతేదూరము.

2626. నందిని చెయ్యవయ్యా ఆచార్య అంటే పందిని చేసేట్టా.

2627. నక్క పోయిన తరువాత బొక్క పట్టుకుని ఏడ్చాడట.

2628. నక్క జిత్తులు నారదుడి ఎత్తులు.

2629. నట్టేట్లో వేసినా ఎంచి మరీ వెయ్యాలి.

2630. నమ్ము నమ్ము నారాయణ అంటే నక్కను నమ్మతా అన్నాట్ట.

2631. నలుగురు నడిచేది దారి పదుగురు చెప్పేది పీతి.

2632. నరుడు కన్ను పడితే పల్లరాయి బద్దలవుతుంది.

2633. నాతికి వయసొచ్చిందంటే కనీనం కోతి మొగుడన్నా కావాలి.

2634. నాదం లేని గంట నాములేని పంట.

2635. నానాప చేనుగదా అనుకుంటే వుంగడి తగిలిందంట.

2636. కాకిగూట్లో కోయిలగుడ్డు.

2637. నామాల కాకి, విభూది గద్ద, పిద్దుడి కయివా దొరకవు.

2638. మూరు కాకులు ఓ కోయిలమ బతకనిస్తాయా?

2639. వవుంసకుడికి రంభ దొరకదు, గొడ్రాశికి సంతాముండదు.

2640. నామాలు పెట్టేవంత మాత్రవే చావు బుద్దులు పోతాయా?

2641. వెమతిని చూచిన కాకి పించెం పెట్టుకుంటుందట.

2642. నత్తవడక, తాబేలు వరుగు.

2643. నోరు గలవాడిదే రాజ్యం కర్రగలవాడిదే బర్రె.

2644. నిప్పు నెవరన్న గుడ్డను కట్టుకుంటారా?

2645. నీ ముఖాన పొద్దు పొడిస్తే - నాయింట కనకం గురు స్తుందన్నాట.

2646. పంచాంగం పోయిందని తిధివారాలు పోతాయా?

2647. పండ్ల చెట్టు కాసేవాడికే ఆ దెబ్బలు తప్పవు.

2648. పంది మెచ్చేది బురద - పడతి మెచ్చేది పన్నీరు.

2649. పందిరి మంచంమీద పడుకున్ననే పందిరి గుంజా పనిచెయ్యి అన్నాట్ట.

2650. పచ్చగడ్డికి నీళ్లు ఆగుతాయా?

2651. పదిరోజులు పస్తున్న వాడింటికి మూడురోజులు పస్తున్నవాడు వెళ్ళాడట

2652. పడమర మెరిసింది - ఉత్తరం ఉరిమింది పిడుగులు పడ్డాయి అన్నాట్ట.

2653. పానకంలో పుడక - వడపప్పులో గరిక

2654. పట్టేవర్ధనం పెట్టేను పాదపూజ చేయమన్నాట్ట.

2655. పట్టెడన్నం కావాలిగాని గంపెడు గడ్డెందుకు?

2656. పిల్లను చూచి చీరకొనాలి - బావి చూచి చేద కొనాలి.

2657. పిల్లపోయినా పురిటికంపు పోలేదట.

2658. బెల్లమున్నచోట చీమలు చేరుతాయి

2659. భిక్షాధికారికి లక్షాధికారికి ఎందుకు పోలిక?

2660. మొగుడు చచ్చి మొత్తుకుంటూ వుంటే రంకు మొగుడొచ్చి రాళ్ళేసేడట.

2661. భలేభలే అంటాడు ముఖం తెలుసా అన్నాట్ట.

2662. మీయింట ఇంగలం మాయింట మంగలం అన్నాట.

2663. మంగలి పని గొరగడం చాకలిపని ఉతకడం.

2664. మంచం క్రింద మంతరసాని, మంచంపైన దొంగచూలాలు.

2665. మతిలేని పెళ్ళం గతిలేని మొగుడు.

2666. మనింటి దీపమేగదాని ముద్దుపెట్టి అన్నాట్ట.

2667. మంచి మనిషి లోతు - పాడుగొయ్యిలోతు తెలియవు.

2668. మట్టి దొరికిందని మాణిక్యం దొరుకుతుందా.

2669. మనిషి కడుపున రాక్షసి పుట్టచ్చు. రాక్షసి కడుపున మనిషి పుట్టడు.

2670. మాచికమ్మ సమర్తాడిందటు నాలుగు తాటాకు ముక్కలి మ్మానాట్ట.

2671. మాచర్ల రాజులకు మీసాలు లేవంటే వల్నాటి రాజుల మిద్దెలకు వాసాలు లేవన్నాట

2672. మార్గశిరంలో మబ్బులు మాఘమాసంలో వానలు.

2673. మూల ముంచుతుంది విశాఖ వినురుతుంది.

2674. మూలవిరాటుకు పూజలేనప్పుడు - ఉత్సవవిగ్రహాలకు హారతులెందుకు?

2675. మింగమెతుకు లేదు తాగ గంగ లేదు.

2676. మొగుణ్ణి గిల్లి మొయ్యో మొయ్యోమన్నదటు.

2677. మోటువాడికి మొగలి పువ్విస్తే, తాంబూలమా అన్నాట్ట.

2678. మారుమనుం కోడలికి మలిమనుం అత్త సలహాలు

2679. ముడ్డికి తెలుస్తుందా కొప్ప అందం?

2680. మొగుడంటే ముఖం మార్చు రంకు మొగుడంటే రంగు మార్చు

2681. రాజుగారి మేడలో గువ్వ చేరింది, రాణిగారి మేడమీద గోరింక చేరింది.

2682. రామాయణంలో పిడకలవేట రంగసాని దిబ్బమీద రంకులాట.
2683. రాతికుండ ఇనకతెడ్డు ఎక్కడన్న వుంటాయా?
2684. రోతు మెతక అయితే గుర్రం మూడుకాళ్ళతో నడిచిందంట.
2685. రాక రాక అంటే పోకే పోకే అందట.
2686. రాజుగారి బావమరిదైన, బోగందాని తమ్ముడైన అన్నీ లాభాలే!
2687. రంభకోసం స్వర్గానికెళితే రాలుగాయే ఎదురయిందట!
2688. రాయిరాయి రాసుకుంటే నిప్పురవ్వలు. కొమ్మా కొమ్మా రాసుకుంటే నిప్పమంటలు.
2689. రాగాలు తీసి తీసి గవయ్య అయినాడు.
2690. రోగాన పడీ పడీ నరకాన చేరాడు.
2691. రాచి రంపాన పెట్టే రకం
2692. రాగిడబ్బు సంపాదనలేదు వెండిరూపాయి అప్పా?
2693. రండి రండి రావే అంటేముండా వస్తావుండు అందట
2694. రాజునుజూసిన కంట మొగుణ్ణి మొత్త బుద్ధయిందట
2695. రామారామా అంటే ఏమిటా బూతులు అన్నాట్ట
2696. రామాయణమంతావిని రాముడిపెళ్ళాం సీతేనా అన్నాట్ట?
2697. రామ రామ అంటే రామకోటి, కామ కామ అంటే కామ కోటి!
2698. రావణ కాష్ఠం విభీషణ రాజ్యం
2699. రామన్నకు భీమన్నకు వరస కలిసినట్టు
2700. రాలుగాయి పెళ్లాం పేచికోరు మొగుడు
2701. రాయి ఏదయినా మానే పళ్ళూడగొట్టుకోడానికి
2702. రాతి ముగ్గు కోతి ముగ్గు
2703. రాముడు కాలుతగిలి రాతివాతయితే నాకాలు రాయికి తగిలి కోతిపుండయింది.
2704. రండ ముదిరితే రంగసాని, తొండముదిరితే వూసరవెల్లి
2705. రహస్యంగా బుట్టలో పెడితే వీధిపాలైందిట

2706. రంకుతనంవల్ల బొంకుతనం వల్ల బతుకుతీరదు.
2707. రాగులు చల్లితే రేగులు మొలిచాయట
2708. రథమెక్కింది దేవుడే అయినా కదిలించాల్సింది కనకా చారి.
2709. రెప్పవాల్చింది కొంపలార్చింది
2710. రాసిన తప్పలు దిద్దుకోవచ్చు చేసిన తప్పలు దిద్దుకోలేము
2711. రౌతుకొత్తైతే గుఱ్ఱం కుంటిందట
2712. రెండుపూటలా తినడంభోగం ఒంటిపూట తింటం ఉప వాసం
2713. రానున్నది రాకమానదు పోనున్నది పోకమానదు
2714. రాక్షసికి నరమాంసం ముద్దు పండుకోతికి పుండుముద్దు.
2715. రాగిగొట్టం అయితే తాయిత్తు బంగారు గొట్టమైతే భుజకీర్తి
2716. రచ్చకెక్కినదాన్ని రాజయినా ఏం చేయలేడు
2717. రోజూతినేది తిండి. భక్ష్యంతో తినేది భోజనం
2718. రాగంతీస్తే గవయ్య చిడతలు కొడితే రాఘవయ్య
2719. రాచమీనుగ తోడులేనిదే పోదట
2720. రాజులదగ్గర ఉంటే రత్నాలు పేదల దగ్గరుంటే పలుకురాళ్ళు
2721. రామాయణ మంతావిని ఆంజనేయుడికి తోకుందా అన్నాట్ట
2722. రామకోటి రాశాట్ట తీటరోగం వచ్చిందిట
2723. రంకుతవం నేను చేస్తే నీకేం వచ్చిందే పోలేరమ్మ అన్నాట్ట.
2724. రేపటికి రెండు అనుకుంటే ఎల్లుండికి మూడు
2725. రామచిలుక మాట మాట అంటే బూతుబూతు అందిట
2726. రాజ్యంకూలిపోయినా బోగందాని బురుజు నిలిచిందిట.
2727. రానుకునేదినాకు వూనుకునేది నీకు అన్నాట్ట
2728. రోలెక్కిన చిన్నది వోలి ఇచ్చిరమ్మన్నదట
2729. రాబందులకు చచ్చిన గొడ్లేప్రీతి
2730. రాటం మీదరాగం ఘోటంమీద దరువు.
2731. రాత్రి జాగారం పగటి పని చెరిచిందట
2732. రాగం తప్పిందిరా అంటే యతికి మతిలేదురా అన్నాట్ట

2733. రోకలితేరా పిచ్చోడా అంటే తలకి చుట్టుకోనా అన్నాట్ట
2734. రాతిబొమ్మకు బంగారపు సొమ్ములు బంగారు బొమ్మకు ఆకులు, పూలు
2735. రుచికి పుల్లకూర వాసనకు కరివేపాకు
2736. రాజురాజు అంటే తిండికా, వనికా అని అడిగాట్ట
2737. రత్నాలు రాలాలి మంత్రాలు వెయ్యి అన్నాట్ట
2738. రాజుకంటే మొండివాడే బలవంతుడు
2739. రోగికి నిద్రరాదు భోగికి కునుకురాదు
2740. రాలిన పళ్ళు వేగినగుళ్ళు
2741. రోగాలు రాగాలు ఎన్నెన్నో ఉన్నాయి
2742. రాజా వారు ముష్టిదాన్ని మెచ్చారేమంటే నాకళ్ళతో చూడు మంత్రి అన్నాట్ట.
2743. రెక్కలాడించిందే పక్షి
2744. రాముడులేని రామాయణమా?
2745. రంకునేర్చిన దానికి బొంకు నేర్చింది తోడు
2746. రాహువు కేతువు కలిసి శనికి సహాయం చేశారట
2747. రామాయణంలో భీముడెందుకు లేడు అన్నాట్ట
2748. రాతికుండని చూసి మట్టికుండ పారిపోయిందిట
2749. రూపాయిలేని వాడు కానిలేనివాడి దగ్గరికి అప్పుకెళ్ళాట్ట
2750. రామాయణం రాసింది బోయ భారతంరాసింది కోయ
2751. రామరాజ్యంలో బంగారం కరువు భరత రాజ్యంలో భోజనం కరువు
2752. రెడ్డొచ్చె మొదలాడు రాజొచ్చెమళ్ళాడు అన్నాట్ట
2753. రాజు మెచ్చిన భోగంది రాజ్యానికి సాని అయిందిట
2754. రంగసానే దొరసాని దొరసానే రంగసాని
2755. రత్నాలన్నీ కోటలో రాళ్ళన్నీ పేటలో
2756. రాజుగారి బావమరిది హోదా సానిదాని తమ్ముడుసోకు
2757. రాజుతలచుకుంటే రాళ్ళచేలో రత్నాలు పండుతాయి

2758. రొయ్యగాడికి బారెడు మీసం రోషగాడికి మూరెడు మీసం
2759. రోగం సంగతి రట్టయింది సంసారం గుట్టుగా ఉంచు అన్నాట్ట
2760. రోసానికి పోయిన పందెగాడు రోలుమెళ్ళో కట్టమన్నాట్ట
2761. రాయని భాస్కరుడు గీయని చిత్రకారుడు.
2762. రత్నానికి వాసనుంటుందా స్వర్ణానికి రుచుటుందా.
2763. రైతేరాజు బుధుడేమంత్రి
2764. రోగికోరిన పత్యమే వైద్యుడు చెప్పాడు
2765. రోలువెళ్ళి మద్దెలతో మొరపెట్టుకుందట
2766. రోషంలేని బంటుకు మీసంలేని రాజుకు నష్టమే లేదు.
2767. రెక్కాడితేగాని డొక్కాడని వాడికి రత్నం దొరికితే రాయి అన్నాట్ట.
2768. రాజెక్కింది గుట్టం చాకలెక్కింది గాడిద.
2769. రెండురెండే మెల్లంగారండే
2770. రోటికాడ రోకటిపాట ఇసురాయికాడ అదేపాట.
2771. రక్షించిన వాడ్నే భక్షించు అన్నాట్ట
2772. రాగంరాని వాడికి పాటమోజు తాళంరాని వాడికి భజన మోజు
2773. రాత్రంతా భజనచేసినా భక్తి పూజ్యమేనట
2774. రాజోగారొచ్చారు రాగి సరకటి పెట్టమన్నారట.
2775. రెక్కలేని పక్షి లోకలేని నక్క
2776. రాజ్యంపోయింది రాజ్యం పోయింది ఇంకేముంది పోవటానికి
2777. రాజీవాసం వచ్చింది మూలవాసం పీకమన్నాట్ట
2778. రాత్రికి వెన్నెల అందం చేనుకు కంకులు అందం
2779. రంగుల ఈక పక్షి పంజరావికి అందం.
2780. రాతరాసింది బ్రహ్మ గీతగీసింది లక్ష్మణుడు
2781. రోగానికి తగిన మందు పడితేనే రోగికి లాభం
2782. రోగం ఒకటి మందొకటి
2783. రోగానికి, రాగానికి, భోగానికి అంతంలేదు

2784. రాయిదెబ్బతిన్నా కర్రదెబ్బతిన్నా కడుపులోకి దొరికితే కైలాసం పోయినట్టే.
2785. రాజుగారి మోజు భోగందానికి భోగం.
2786. రహస్యం బట్టబయలు చేసి ప్రచారం మూసేశాడట.
2787. రంగులు మార్చేది ఊసరవెల్లి.
2788. రామచిలకవలుకు, కోకిలమ్మకులుకు
2789. రొట్టెవిరిగి నేతిలోపడ్డా లేనే అదృష్టముండాలి.
2790. రొయ్యమీసాలు దోమనడగేతం ఎవరికోసం
2791. రాగల వసంతాన్ని కాకులు ఆపగలవా?
2792. లాలీ లాలీ జో లారీ లారీ డీ
2793. లోకాజనాసుఖినో భవంతు అంటాడు విద్వాంసుడు అనారోగ్యమే మహా భాగ్యం అంటాడు వైద్యుడు
2794. లంకలో విభీషణుడు అడవిలో సూర్పణఖ
2795. లేనిదానికోసం పోతే ఉన్నది కాస్తాపోయింది
2796. లోకం ఎరగనివాడు అలంకారం ఎరగని ఆడది కొరగారు
2797. లంకణాల్లో తెచ్చుకున్న బలమంతా అపత్యంలో హరించుకు పోతుంది.
2798. లాభం లేని శెట్టి వరదన పోడనీ చెయ్యిచాచినా అందుకో లేదట.
2799. లాభానికి వ్యాపారం జుట్టువట్టుకోడానికి జూదం
2800. లంకలో మేత తేవాలి ఏటికి అడ్డుకట్టమన్నాట్ట
2801. లంకలో పుడితే రాక్షసుడు కిష్కిందలో పుడితే కోతి.
2802. లంకణం చేయమంటే పచ్చమేంటి అన్నాట్ట.
2803. లగ్నం ముందా వల్లకి ముందా అన్నాట్ట.
2804. లేవలేని అత్తకి ఓపికలేని కోడలు సహాయం
2805. లేస్తే మనిషికాడు కదిల్తే కోతికాడు
2806. లాభం గూబలో కొచ్చింది ఆవునెయ్యితో తలంటుమన్నాట్ట

2807. లేకలేక లోకాయి పుడితే చెవులు కుట్టడానికి గడ్డపార కావాలన్నాట్ట.
2808. లేడికి లేచిందే ప్రయాణం పందికి పడుకుంచే నిద్ర.
2809. లోగుట్టు పెరుమాళ్ళకెరుక తెరగుట్టు సాతానికెరుక.
2810. లోభిసొమ్ము లోకులపాలు కానిసొమ్ము కాకులపాలు.
2811. లంకంత కొంపలో చెట్టంత చీపురు.
2812. లోకాయికి మాటనష్టం లోభికి మూటనష్టం.
2813. లవణం అంటే నాకు తెలియదా సోమిదేవమ్మ కూతుర్ని దూడరేణం అన్నట్ట.
2814. లోకం మెచ్చింది గొప్ప లోభిమెచ్చింది దిబ్బ.
2815. వెన్నెల అడవి కాచినా, వర్షం సముద్రంలో కురిసినా ఒకటే.
2816. వేములో తీపుండదు అత్తరికంలో ప్రేమ ఉండదు.
2817. విషం మాటలు తేనె పూతలు
2818. వుండి వుండి వసంతమాడాలనుకుంటే అవ్వ ఎదురొచ్చింది
2820. విశ్వేశ్వరుడైనా శని ప్రభావానికి లోకువే.
2821. వారణాసిలో గంగశుద్ధి జగన్నాధంలో కులంశుద్ధి.
2822. వాసనంటూ ఉంటే ఏ గుడ్డ కప్పినా ఆగదు.
2823. వెర్రిలేవి గొల్ల తీపిలేని చెఱుకు
2824. వేర్లు పడ్డ కాపురం గట్లు పడ్డ పొలం
2825. వీరణం లేనిది కొలువు కాదు పూరణం లేనిది బూరెకాదు
2826. వేలికి వేస్తే మెలికె కాలికి వేస్తే బంధం
2827. వారకాంత కట్టిన చీర వారణాసిపట్టు వేదరాలు కట్టిన చీర పిచ్చిపట్టు.
2828. వాసం పారు తప్పరాదు చుట్టరికం కులం తప్పరాదు
2829. వేడి నీళ్ళ పక్కన చన్నీళ్ళు ఉండాలి.
2830. వీధిలో చేసుకున్నాడు ఇంట్లో ఉంచుకున్నాడు.
2831. విజయభేరి మ్రోగించు అంటే రణభేరి మ్రోగిస్తావన్నాట్ట
2832. విశ్వామిత్రుడు సృష్టించిందే త్రిశంకు స్వర్గం.

2833. వుల్లిలేని కూర వప్పలేని పెళ్ళి.
2834. వైష్ణవుడు గురువు సాతాని శిష్యుడు.
2835. వీరణానికి తోరణం కడితే తాతయ్యకు పెళ్ళా అందిట.
2836. విద్యలేని బ్రాహ్మడు కత్తిలేని క్షత్రియుడు.
2837. వైకుంఠం పోవాలనుందా నాచేతిమాత్ర ఒకటిస్తానన్నాట్ట.
2838. వర్షంకురుస్తుంది అనుకుంటే వరద గూడేసిందట.
2839. వైరాగ్యంకోసం పురాణం వింటే పచ్చిశృంగారం వంటపట్టిందట.
2840. విశాఖలో ఇల్లుకట్టద్దు పుబ్బలో విత్తు చల్లద్దు అన్నాట్ట.
2841. విరోధికి లోకం గిట్టదు యదార్థానికి అసత్యం గిట్టదు.
2842. వంటఇంట కుందేలు కుదిపటిదగ్గిర కోడి.
2843. వండుకోడం చేతకానమ్మకు దండుకోడం చేతవ్వాలి.
2844. వరహా అనలుకన్నా మెహరు వడ్డీ ముద్దు.
2845. వనుదేవుళ్లాంటి వాడే అవసరానికి గాడిదకాళ్ళు పట్టాడు.
2846. వనితక్కాని లతకుకాని, కవితకుకాని సహాయం అవసరం.
2847. వడ్డించేవాడు మన వాడేలే కడ బంతిన కూచో పరవాలేదు అన్నాట్ట
2848. వాతల అందం చూసి వాతరోగం పోయిందిట.
2849. వెన్నెల కాస్తే వున్నమి చుక్కలు కాస్తే అమాస.
2850. వెన్నువేస్తే వైరుకర్ర పాన్నువేస్తే చేతికర్ర
2851. వేలంవేస్తే అధికారి దండోరావేస్తే ఊరికాపరి.
2852. వెంకటేశ్వరుడికే తప్పలేదు వడ్డీలు కట్టడం.
2853. వేరుకు అందాలి నీరు కంకికి అందాలి పైరగాలి.
2854. వర్షాకాలంలో వరదలు ఎండాకాలంలో వడగాలులు.
2855. వొంటినిండా గంధం పంటినిండా వక్క
2856. వొడికితే దారం, ఒణికితే రోగం
2857. వంటిపూట రోగానికి పుట్టెడుమందులు.
2858. విష్ణువు పేరుతో గంగిరెద్దు శివుడు పేరుతో ఆంబోతెద్దు.

2859. వజ్రాయుధం వంటి మందు రామబాణం వంటి రోగం.
2860. విద్యలేని అయ్యగారికి వినయంలేని బంట్రోతు.
2861. వ్యాఘ్రానికి దయలేదు కామధేనువుకు స్వార్థంలేదు.
2862. వంకాయ కూరకు మెంకాయ మసాల.
2863. వీరమ్మభోగం రాగమ్మరాగం.
2864. వశిష్ఠుల వారు మంత్రాలు చదివితే పెళ్ళి అయిపోయినట్టేనా?
2865. వీధిలో వీరంగం సంతలో సారంగం.
2866. వయస్సు వస్తే సరసం వస్తుందా?
2867. వసంతం వచ్చింది కోకిల కూసింది.
2868. శంకినీ జాతికి పద్మినీ బుద్ధులా?
2869. శంకరగిరి మాన్యాలకు దారి ఎటు అడిగాట్ట.
2870. శంకరా శంకరా అంటే మూతి వంకర పోద్దాన్నట్లు
2871. శతమానం నాకెందుకూ ఒక మానంతో చస్తుంటే అన్నాట్ట
2872. శంభులింగం కుప్పెకట్టు రామలింగం కనికట్టు
2873. శకునంచూసి పెళ్ళి కెళితే పేలాలేగాయట
2874. శ్రీవైష్ణవులమధ్య రొయ్యల బుట్టభాళి
2875. శేషాయ బుసలు కొడితే గరుడాయి గాండ్రించాడట
2876. శుద్దులు వండైనా ఒక్కముద్దు మిన్న
2877. శంఖం ఊదేది శంకుపాతేది
2878. శిష్యుడు పెరిగితే గురువు
2879. శనిపడితే ఏడేళ్ళు నేపడితే పద్నాలుగేళ్ళు
2880. శ్రీమహాలక్ష్మికి అవతారాలెక్కువ.
2881. శంభో శంకర అంటే మూతివంకరపోయింది అన్నాట్ట
2882. శెట్టిచేసిన ధర్మాలు సత్రంరాయిలో తెలుస్తాయిట
2883. శివ శివ అన్ననోటితో ఛీ ఛీ అన్నాట్ట
2884. శిరోభారం ఎందుకొచ్చిందంటే ఆలి చెయ్యి తగిలిందన్నాట్ట
2885. శత్రువుని చూసి కోషం సంతుని చూసి శాంతం.

2886. శుక్రవారంనాడు తన సొమ్ము మంగళవారంనాడు మంది సొమ్ము దాచుకోవాలట
2887. శంఖుగంట వాయిస్తే జంగం తాషామార్చా వాయిస్తే సా
2888. శతమర్కట అంటే విద్యార్థిని కాను అన్నాట్ట
2889. శివార్చకుడు వెళ్ళి తంబళిని కొట్టాట్ట
2890. శుంఠశుంఠ అంటే నాపేరెట్ల తెలుసు అన్నాట్ట.
2891. శగ తగిలితే పాకం కరుగుతుందట.
2892. శివుడంటే యముడికి కూడా భయమే
2893. శ్రావణ మేఘాలూ చిత్త జల్లులు.
2894. శివరాత్రికి చలి శ్రీరామనవమికి ఎండ.
2895. శోభనం నాడు సంతోషం, పురిటి నొప్పుల్లో ఏడుపు తప్పదు.
2896. శాస్త్రుల్లవారు సంధ్య వార్చక పోతే పాద్దుకుంకదా
2897. శివకాశిలో చేసింది ఆటంబాంబుకాదు రాజన్న చేసింది రాకెటుకాదు.
2898. శుక్రవారం శక్తిపూజ శనివారం శివపూజ.
2899. శనిగ్రహం చూపు, బుధగ్రహం దయ.
2900. శివరాత్రికి జంగాలు, సంక్రాంతికి హరిదాసులు.
2901. శివశివ అని సిగపెంచితే గోవిందా అని గొరిగేశాట్ట.
2902. 'శతమానం భవతి' అంటే ఒకటి చాల్లే అన్నదిట
2903. శతకోటి లింగాలున్నాయంటే నాదెక్కడుంది అన్నాట్ట.
2904. శంకినీ జాతి పాతివ్రత్యం
2905. సంకరజాతి అంటే సజ్జకర్రలాంటిదా అన్నట్టు.
2906. స్వర్గంలో శనికి భయపడి అరణ్యంలో దాక్కున్నాట్ట.
2907. సుఖమెరగని నిద్ర, ఆకలెరగని వంట
2908. సోమలింగం సోమలింగం అంటే రామలింగం కొడుకా అన్నాట్ట
2909. సోమవారం వాగ్దానం మంగళవారం తొంటిచెయ్యి
2910. సూది బెజ్జం అంత గొంతు ఆకాశమంత ఆశ.
2911. సూర్యుడి ఆవేశం కవిగారి కావేశం.

2912. సన్నాయి నొక్కులేగాని సంగీతం లేదు.

2913. సూదికోసం సోదికి పోతే ఏడుతరాల రంకు బయటు పడిం దిట.

2914. సలక్షణాల పెళ్ళికొడుకు అనుకుంటే అలక్షణాలన్నీ బయ టుపడ్డాయట.

2915. సంసారం వద్దని సన్యాసం పుచ్చుకుంటే గాడిద బుఱ్ఱమీది పడింది.

2916. సొంతిలేని కషాయం రాముడు లేని రామాయణం

2917. సాలెనేసిందే బట్ట కుమ్మరి చేసిందే కుండ

2918. సంగీతానికి గాడిదెనడగాలి అందానికి లొట్టసుడగాలి.

2919. సత్యభామ వేషంవేసి ఒక్కసారి చస్తానన్నాట్ట.

2920. సంతానంలేని సిరి పాండిత్యం లేని వేరు.

2921. సంతకం బలికోరుతుంది సరసం చలికోరుతుంది.

2922. సింగినాదంలో శ్రుతిలేదు

2923. నైవేద్యం చెయ్యనివాడికి నైవేద్యానికి కూడా దొరకదు.

2924. సంతులేని తల్లి సింతలేని పెళ్ళి.

2925. స్థానబలమేకాని తనబలంలేదన్నాట్ట

2926. స్వర్ణం చూసిన కంసాలిప్రేమ

2927. సరాల్లోదాగింది దారం పూదండలో దాగింది నార

2928. సిగ్గులేని వాడు శ్రీరంగం పోతే ఎగ్గులేని వాడు వెంకటగిరి పోయాట్ట

2929. సత్యం తప్పినా పత్యం తప్పినా పాట్లు తప్పవు

2930. సామ్ముల ఆశ పాపం తెచ్చింది చెడు ఆలోచన చేటు తెచ్చింది.

2931. సింగారించుకున్నా చేమె చిన్నదానా అంటే చలిగా ఉందిరా పులి మావ అందిట.

2932. సాక్ష్యం చెప్తావా శెట్టి అంటే సందులో అడిగొస్తా అన్నాట్ట.

2933. సాక్ష్యం చెప్పవే మానసా అంటే నోరు మూసుకొని నిద్రపో అందిట

2934. సంచిలేని వాడికి ముష్టిలేదు మల్లలేని వాడికి మాదాక్షవం లేదు.

2935. సిగబారెడు దండమూరెడు

2936. సీతకు చెరలేక పోతే రావణాసురుడు లేడు

2937. స్వర్ణానికి వాసన రత్నానికి రుచి ఉండదు

2938. సంకటికోసం రాగులు గంజికోసం చోళ్ళు

2939. స్వర్ణం బండెడున్నా చిటికెడు టంకంలేనిదే అతుకుపడదు.

2940. సిద్దడి గురువు బ్రహ్మంగారు అబ్బడి గురువు అయ్యంగారు

2941. సొంతిముదిరి అల్లాన్ని వెక్కిరించిందంట

2942. సంతోషం లేనిదే బలంలేదు ధైర్యంలేదు.

2943. సంధ్యా వందనం చెయ్యరా అంటే సూర్యుణ్ణి ఆగమన్నాట్ట

2944. సంతలో సంసారం సానిదానికి పాతివ్రత్యం

2945. సంగీతానికి గార్ధభం హాస్యానికి కోతి

2946. సంసారం విడిస్తే సన్యాసం, స్వర్గం కాకుంటే కైలాసం.

2947. సన్నబియ్యంతో అన్నం ముతక బియ్యంతో పులిహోర.

2948. సన్నెకల్లులేక పోతే పెళ్ళి ఆగదు సంధ్యవార్చకపోతె సంధ్య ఆగదు.

2949. సాతావిజియ్యరు మంత్రిత్వం చాంద్ర ప్రభువు రాజ్యాంగం

2950. సీతపుట్టకపోతే రామాయణంలేదు. కృష్ణుడు పుట్టకపోతే భారతంలేదు.

2951. సిరాబుడ్డి తేరా అంటే మొహం అంతా పూసుకున్నాట్ట

2952. సకలగుణాభిరాముడు అంటే కుంటిసీతమ్మ మొగుడా అన్నారట

2653. సూర్యుడా! నమస్కారం చేస్తాను అంటే ఆగుతాడా

1954. సంపదతెచ్చిన మెప్పులు దానితో పాటే పోతాయి
1955. నుబుద్ధికి చేటులేదు అబుద్ధికి అదుపులేదు.
1956. సందడిలేని పండగ తాళంలేని సంగీతం
1957. సాగినంతసేపు బొంకు సంబరంగానే ఉంటుంది
1958. సాయిబాబా సాయిబా? దేవుడు హిందువా?
1959. సోమవారం నాడు ఉపాసనా శుక్రవారంనాడు ఉపాదానం
1960. నురసుర మంటే నిప్పు, జరజర మంటేనీరు
1961. సిరిగలవాడే రాజు
1982. సోవియట్ వాళ్ళది శాంతిఖర్చు అమెరికా వాళ్ళది యుద్ధ ఖర్చు
1963. సభలో సోదరులు ఎన్నికల్లో మహాశయులు
1964. స్తంభంలేచినంత మాత్రాన భవనం అవుతుందా
1965. మూడిలోది దారం. దబ్బనంలోది తాడు
1966. సత్యంగారు అసత్యం పలకమంటే మాయింటి పేరబద్దమేగా
1967. సోమవారం శుభలక్ష్మి మంగళవారం మహాలక్ష్మి
1968. సోదిచెప్తే సోదమ్మి, మంత్రమేస్తే మంత్రగత్తె
1969. సాలినేత పట్టువంచె, మాలనేత మడివంచె.
1970. స్వామికార్యం స్వకార్యం సత్వరం జరగాలి.
1971. సత్యమే జయం అసత్యమే భయం.
1972. సుఖం స్వర్గం ఇహం దుఃఖం
1973. స్వర్ణం దగ్గరుంచుకొని బంగారం వెతికాట్ట.
1974. సంతానానికి కుచేలుడు సత్యానికి హరిశ్చంద్రుడు.
1975. సోమరిపోతుకు సోకుచేస్తే సంతను ఇంటికి రమ్మన్నాట్ట
1976. సూర్యుడికి స్వర్గం, లోభికి నరకం.
1977. స్వర్ణకలశంతో ఆవాహన మట్టికలశంతో ఉద్వాసన
1978. నుక్షేత్రంలో కాకి దొండ నల్లరేగడిలో నక్లేరు.

2979. సలహా చెప్పటం సులభం పాటించటం కష్టం.
2980. సరాలకు ముత్యాలు గీతాలకు సరాలు.
2981. సాకులు చెప్పేవాడుపు చేసేవాడు దెప్పడు
2982. సంగీతం నేర్చినకోమటి వ్యాపారం చేసినట్లు
2983. సముద్రంలో వానకురిసినా అడవిలో వెన్నెలకాసినా ఎవరి కోసం 398.914 11 ఎం
2984. సూలీడుకు తీరకలేదు, సారధికి కాళ్ళుచేతు.
2985. సోలిన అత్తసొగసు కొత్తకోడలి సూడసొగసు
2986. సారె తెచ్చిన కోడలు ముద్దైతెచ్చిన అల్లుడు
2987. సర్పంకాదు పాము అన్నాట్ట Acc No. 21193
2988. హంసపాదులరాత అయాసంతో పాట
2989. హడావుడేంటే కుక్క అంటే ఊళ్ళో పెళ్ళే నక్క అందిట
2990. హిమగిరిలో ఉంటే నంది గంగారంలో ఉంటే గంగిరెద్దు
2991. హంసను చూసిన కాకి కులికి కులికి నడిచిందట
2992. హంసరాయబారం కోకిల మేజువాణి
2993. హనుమంతుడు లేని లంకాదహనమా.
2994. హస్తిచచ్చినా దంతాలు దొరికితే చాలు.
2995. హనుమంతుడి భక్తిబలం సీత కోసమా? రాముడుకోసమా!
2996. హనుమంతుడి భక్తిగొప్పా? రాముడి రూపం గొప్పా?
2997. హస్తిజాతి వెళ్ళాం, మూషిక జాతి మొగుడు.
2998. హస్తినిజాతిపుటక, శంకిణీ జాతి బుద్దులు
2999. క్షీరసాగరంలో శేషావతారం, లవణసాగరంలో మత్స్యావత రం
3000. క్షవరం చేస్తే మంగలి తిరుక్షవరంచేస్తే వెంగలి.
3001. క్షేత్రయ్యలో వైరాగ్యం లేదు, సిద్దేంద్రుడులో శృంగారంలేదు.
3002. క్షేత్రయ్యపదం గోపాలుడికిష్టం త్యాగయ్యగీతం శ్రీరాముడి కిష్టం